తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి

పెద్దపల్లి | జగిత్యాల

గురువారం 17 సెప్టెంబర్ 2026 | పేజీలు : 8



Follow :



## సెప్టెంబర్ 30లోగా డిజిటల్ పంటల సర్వే పూర్తి చేయాలి

### కలెక్టర్ కోయ శ్రీహర్ష

**❍ డిజిటల్ పంటల సర్వేపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి,సెప్టెంబర్ 16(జనంసాక్షి) :**

ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో డిజిటల్ పంటల సర్వేను వేగవంతం చేసి, సెప్టెంబర్ 30లోగా పూర్తి చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో డిజిటల్ పంటల సర్వేపై సంబంధిత అధికారులతో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలో చేపడుతున్న డిజిటల్ పంటల సర్వే పురోగతి, రైతుల సాగు వివరాల ఆన్‌లైన్ నమోదు తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా డిజిటల్ పంటల సర్వేను నిర్వహించాలని సూచించారు. ప్రతి రైతు సాగు చేస్తున్న పంట వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి,తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. సర్వే ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా సెప్టెంబర్ 30లోగా పూర్తిచేసేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు.సన్న రకం ధాన్యం సాగు చేస్తున్న రైతులకు ప్రభుత్వం అందించే బోనస్ పొందేందుకు డిజిటల్ పంటల సర్వే వివరాలు కీలకమని తెలిపారు. డిజిటల్ పంటల సర్వే పూర్తికాకపోవడం వల్ల సన్న రకం ధాన్యం సాగు చేస్తున్న ఏ ఒక్క రైతు కూడా బోనస్ కోల్పోకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి రైతుకు సంబంధించిన పంట వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా పర్యవేక్షించాలని సూచించారు.క్షేత్రస్థాయిలో ఏఈఓలు, వ్యవసాయ అధికారులు రైతులతో సమన్వయం చేసుకుంటూ డిజిటల్ పంటల సర్వేను నిర్వహించాలని ఆదేశించారు. రైతుల నుంచి అవసరమైన వివరాలను సేకరించి, సర్వేను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు.మండలాల వారీగా సర్వే పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని, ఎక్కడైనా జాప్యం ఉంటే వెంటనే గుర్తించి సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో ఎంపిక చేయబడిన వాలంటీర్లను పర్యవేక్షిస్తూ,ప్రభుత్వ నిర్దేశిత గడువులోగా డిజిటల్ పంటల సర్వేను పూర్తిచేసి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారులు,వ్యవసాయ విస్తరణ అధికారులు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఐపీఎస్ విద్యార్థులు

### - జిల్లా స్థాయి ర్యాంకింగ్ పోటీల్లో మూడు పతకాలు

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 16(జనంసాక్షి) :**




టేబుల్ టెన్నిస్ పోటీల్లో సుల్తానాబాద్ ఇండియన్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఇటీవల సుల్తానాబాద్‌లోని ఎస్ఎన్ఆర్ స్పోర్ట్స్ అకాడమీలో నిర్వహించిన పెద్దపల్లి జిల్లా స్థాయి ర్యాంకింగ్ టేబుల్ టెన్నిస్ పోటీల్లో ముగ్గురు విద్యార్థులు పతకాలు సాధించి రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ పోటీలకు అర్హత సాధించారు.15 సంవత్సరాల బాలుర విభాగంలో ఎన్. సహర్ష బంగారు పతకం సాధించాడు.13 సంవత్సరాల బాలుర విభాగంలో పి. కౌశిక్, శ్రీతన్ దీక్షన్ కాంస్య పతకాలు సాధించారు.వీరి ప్రతిభకు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.విద్యార్థుల విజయంపై పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్‌కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులను పోటీలకు సిద్ధం చేసిన టేబుల్ టెన్నిస్ కోచ్ సత్యనారాయణను అభినందించారు.క్రీడలతో విద్యార్థుల్లో క్రమశిక్షణ,పట్టుదల,ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని తెలిపారు.క్రీడల్లో విద్యార్థులను ప్రోత్సహించేందుకు పాఠశాల తరపున పూర్తి సహకారం అందిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సునీత,మేనేజర్ శివ,పీఈటీలు సతీష్,జ్యోతి పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఆల్ఫోర్స్ విద్యార్థుల ఎంపిక

### - అభినందించిన ఆల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 16(జనంసాక్షి):**




రాష్ట్రస్థాయి ఖేలో ఇండియా ఖోఖో పోటీలకు ఆల్ఫోర్స్ విద్యార్థులు ఎంపిక అయ్యారని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం సుల్తానాబాద్ లోని ఆల్ఫోర్స్ పాఠశాలలో విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అన్ని రంగాల్లో విద్యార్థులకు నిష్ణాతులైన అధ్యాపకులచే నిత్య శిక్షణ ఇస్తున్నామని దీంతో విద్యార్థులు రాష్ట్ర జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభను కనబరుస్తున్నారని తెలిపారు.పెద్దపల్లి జిల్లా అప్పన్నపేట గ్రామంలో జరిగిన జిల్లా స్థాయి ఎంపిక పోటీల్లో జి. సాయి కీర్తన, పి. హర్షితలిద్దరూ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. నేటి నుంచి హైదరాబాదులోని సరూర్ నగర్ స్టేడియంలో జరగనున్న రాష్ట్రస్థాయి ఎంపిక పోటీల్లో ఈ విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు.జాతీయస్థాయి పోటీలకు ఎంపీక కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం,తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్‌కు..

### - ఘన స్వాగతం పలికిన బిజెపి నాయకులు కందుల సంధ్యారాణి..

**గోదావరిఖని, జనంసాక్షి :**

తెలంగాణ రాష్ట్ర అధికారిక పర్యటనలో భాగంగా ఎన్టీపీసీ జ్యోతి భవన్‌కు విచ్చేసిన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ కి బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కందుల సంధ్యారాణి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా వివిధ సమస్యలపై ప్రజలు, సంబంధిత వర్గాల నుంచి వచ్చిన వినతిపత్రాలను జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ స్వీకరించారు. సమస్యలను పరిశీలించి, సంబంధిత అంశాలపై తగిన చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్టీపీసీ, సింగరేణి సంస్థలకు చెందిన అధికారులు, బిఎంఎస్ నాయకులు సాగర్ రాజు భాస్కర్ రెడ్డి సత్యనారాయణ రెడ్డి నర్సింహారెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు ముస్కూల భాస్కర్ రెడ్డి పాలకుర్తి మండల అధ్యక్షులు మేరుగు నరేష్ గౌడ్ నాయకులు కోడూరి రమేష్ జక్కుల పద్మ ప్రవీణ్ ం .రాజయ్య అనిల్ నాయక్ తదితరులు పాల్గొని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులకు స్వాగతం పలికారు.





వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు ముందస్తు ప్రణాళికతో మౌలిక వసతులను బలోపేతం చేస్తున్నట్లు కరీంనగర్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఏ. విజేందర్ రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా దేవంపల్లి, మొగిలిపాలెంలో రెండు కొత్త 33/11 కేవీ సబ్‌స్టేషన్లను ఏర్పాటు చేసి ప్రారంభించినట్లు ఎర్కొన్నారు. గన్నేరువరం, శాతవాహన యూనివర్సిటీ, వాటర్ వర్క్స్ 33/11 కేవీ సబ్‌స్టేషన్లలో అదనపు పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు, 51 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. అలాగే 19 కిలోమీటర్ల 33 కేవీ, 13.6 కిలోమీటర్ల 11 కేవీ విద్యుత్ లైన్లను ఏర్పాటు చేసినట్లు వివరించారు. తక్కువ వోల్టేజీ సమస్యలను నివారించేందుకు రెండు 600 కేవీఏఆర్ కెపాసిటర్ బ్యాంకులు, ఐదు 2 ఎంవీఏఆర్ కెపాసిటర్ బ్యాంకులను ఏర్పాటు చేసినట్లు చెప్పారు.పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల నిర్వహణ, విద్యుత్ లైన్ల తనిఖీలు, లూజ్ కనెక్షన్ల గుర్తింపు, అత్యవసర సామగ్రి నిల్వ వంటి చర్యలను నిరంతరం చేపడుతున్నట్లు తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక పర్యవేక్షణతోపాటు ప్రతి డివిజన్‌లో అత్యవసర స్పందన బృందాలను ఏర్పాటు చేశామని చెప్పారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడిన వెంటనే స్పందించేలా చర్యలు తీసుకుంటున్నామని, వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే టీజీఎన్‌పీడీసీఎల్ ప్రధాన లక్ష్యమని ఎస్ఈ స్పష్టం చేశారు.



## ఉపాధ్యాయ కుటుంబానికి పీఆర్‌టీయూ చేయూత

రామడుగు(జనంసాక్షి):

మండలంలోని కొక్కెరకుంట ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తూ అనారోగ్య కారణాలతో మరణించిన ఉపాధ్యాయురాలు రోజా కుటుంబ సభ్యులకు ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ పీఆర్‌టీయూటీఎస్ రామడుగు మండల శాఖ ఆధ్వర్యంలో రూ. లక్ష రూపాయల చెక్ అందించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అయిలేని కరుణాకర్‌రెడ్డి, మర్రిజైపాల్‌రెడ్డిలు మాట్లాడుతూ ఖఖీజ పీఆర్‌టీయూటీఎస్ ఆధ్వర్యంలో ఆపదలో ఉన్న ఉపాధ్యాయ కుటుంబాలకు తమ వంతుగా సహాయం చేయాలనే సంకల్పంతో రాష్ట్ర శాఖ సహకారంతో వారి కుటుంబ సభ్యులకు ఈ తోడ్పాటును అందిస్తున్నామని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల నుండి సభ్యత్వంగా స్వీకరించిన డబ్బులలో నుండి కొంత మొత్తాన్ని సంక్షేమ సంస్థ నిధికి తరలించి ఇలాంటి విపత్కర పరిస్థితులలో వారి కుటుంబ సభ్యులకు సహాయం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చాడా శ్రీనివాస్ రెడ్డి, రామిడి సత్యనారాయణ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ముసుకు తిరుపతిరెడ్డి మండల జిల్లా రాష్ట్ర బాధ్యులు ముజీబ్ అవధూత శ్రీనివాస్ బాలకృష్ణారెడ్డి, శ్యాంసుందర్ శ్రీనివాస్ రెడ్డి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# నాలుగు నూతన పారిశుధ్య ఆటోల పంపిణీ



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 16( జనం సాక్షి)మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపరిచేందుకు నూతనంగా అందుబాటులోకి వచ్చిన నాలుగు పారిశుధ్య ఆటోలను మున్సిపల్ చైర్పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ ప్రారంభించి సంబంధిత వార్డులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ.. పట్టణంలో పారిశుధ్య నిర్వహణతో పాటు ఇతర మున్సిపల్ సేవలను ప్రజలకు మరింత సమర్థవంతంగా అందించాలనే ఉద్దేశంతో నూతన వాహనాలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. పారిశుధ్య సిబ్బంది వాహనాలను సద్వినియోగం చేసుకుంటూ పట్టణ పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని కోరారు. నూతనంగా పంపిణీ చేసిన పారిశుధ్య ఆటోలను 1, 2 వార్డులకు కలిపి ఒకటి, 13, 45 వార్డులకు కలిపి ఒకటి, 38, 39 వార్డులకు కలిపి ఒకటి, 26, 27, 28 వార్డులకు కలిపి ఒకటి చొప్పున కేటాయించారు. దీంతో ఆయా వార్డుల్లో చెత్త సేకరణ, పారిశుధ్య నిర్వహణ మరింత సులభతరం కానుంది.కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్పర్సన్ కాసార్ల గోదావరి, కమిషనర్ పర్వతాలు, కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఖాసీంపేటలో దోమల మందు గడ్డి మందు పిచికారీ





గన్నేరువరం, సెప్టెంబర్ 16 (జనంసాక్షి):గన్నేరువరం మండలంలోని బుధవారం ఖాసీంపేట గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో దోమల మందు,గడ్డి మందు పిచికారీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కర్నే చంద్రయ్య ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రధాన రహదారులు, మురుగు కాల్వలు, పాఠశాల పరిసరాలు, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ దోమల నివారణ మందును పిచికారీ చేయించారు.అలాగే గ్రామంలో పెరిగిన గడ్డిని తొలగించేందుకు గడ్డి మందును కూడా పిచికారీ చేశారు. వర్షాకాలంలో దోమల బెడద ఎక్కువగా ఉండటంతో ముందస్తు జాగ్రత్తగా ఈ చర్యలు చేపట్టామని సర్పంచ్ కర్నే చంద్రయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ సందవేణి ఐలయ్య, గ్రామ కార్యదర్శి అరుణ్ కుమార్, కరోబార్ పార్వారం, పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రామలక్ష్మణపల్లెలో గ్రంథాలయాన్ని ప్రారంభించిన గ్రామ సర్పంచ్



ముస్తాబాద్ సెప్టెంబర్ 16 (జనం సాక్షి)ముస్తాబాద్ మండలం రామలక్ష్మణ పల్లె గ్రామ సర్పంచ్ కోటగిరి ఎల్లవ్వ ఎల్లయ్య, ఆధ్వర్యంలో గ్రామంలో నూతన గ్రంథాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలానికి దూరంగా ఉన్నటువంటి చివరి గ్రామం రామలక్ష్మణ పల్లెకు ప్రొఫెసర్ జయశంకర్ గ్రంథాలయం ఏర్పాటు చేయడం జరిగింది. విద్యార్థి విద్యార్థులు న్యూస్ పేపర్ గాని, గ్రూప్ వన్ ,గ్రూప్ టూ కు ప్రిపేర్, బుక్కులు కథల బుక్కులు దాదాపు 500 బుక్కులు ఈ గ్రంథాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది. దీనికి ఇంకెవరైనా దాతలు అందించి మరింత ముందుకు కొనసాగించే విధంగా కృషి చేయాలని దాతలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దమ్మ రవీందర్ రెడ్డి, ఉప సర్పంచ్ పంచాయతీ పాలకవర్గం ఆశ వర్కర్ దేవలక్ష్మి, అంగన్వాడి టీచర్ , మహిళ సంఘం అధ్యక్షులు మహిళలు గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా వినాయక పూజా కార్యక్రమం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 16( జనం సాక్షి)కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో వినాయక నవరాత్రుల సందర్భంగా నిర్వహించిన వినాయక పూజా కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ వినాయక చవితి పండుగను ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్పర్సన్ కాసార్ల గోదావరి, కమిషనర్ పర్వతాలు,కాంగ్రెస్, దీ=రా ఐబీజేపీ కౌన్సిలర్స్ మరియు కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మణపల్లిలో భూ భారతి రీ సర్వేకు రైతులు సహకరించాలి



వీణవంక (జనం సాక్షి)సెప్టెంబర్ 16వీణవంక మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో బుధవారం నిర్వహించిన భూ భారతి రీ సర్వే అవగాహన సమావేశాన్ని మండల రెవెన్యూ అధికారులు నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హుజురాబాద్ ఆర్డిఓ జల కుమారి హాజర య్యారు. ఈ సమావేశానికి మండల తహసిల్దార్ ముద్దసాని రమేష్ అధ్యక్షతన గ్రామంలో భూ భారతి రీ సర్వే నిర్వహించారు .మండలంలోని14 రెవెన్యూ గ్రామాలు ఉండగా బ్రహ్మణపల్లి రెవెన్యూ గ్రామాన్ని ఎంచుకొని పైలట్ ప్రాజెక్టు కింద భూ భారతి రీ సర్వే ప్రారంభించడం జరుగుతుందని,రీ సర్వేకు రైతులు సహకరించాలని అన్నారు.డిజిటల్ సర్వేలో భూ క్రమతలలో అవకతవకలు జరిగిన ఆర్డీవోకు అప్లై చేసుకోవచ్చని,సర్వేపై రైతులందరూ సహకరించాలన్నారు.ప్రతి ఒక్క భూ క్రమతానికి ఒక నంబర్ వస్తుందని,దానినే భూ ఆధార్ అంటా రని,పంట పొలాలలో హద్దుల సమస్యల పరిష్కారా నికి డిజిల్ సర్వే ప్రామాణికం కానుం దన్నారు.భూ ఆధార్ తో రైతులు ఎరువులను మందులను,సబ్సిడీ రాయితీలను రైతులు ఈజీగా పొందవచ్చునని తెలిపారు.22-ఎ ప్రభుత్వ నిషేధిత భూముల్లో ఎలాంటి మార్పులు ఉండవని,ఎవరైతే అసైన్డ్ అయి ఉన్నారో వారికి హక్కులు ఉంటాయని ఆర్డిఓ తెలిపారు.రైతులు సంవత్సరాల తరబడి మోకపై ఉండి,పట్టా లేని అధికారుల పరిశీలన అనంతరం భూ ఆధార్ ఇవ్వడం జరుగుతుందన్నార ు. భూములను సర్వే చేయకపోవడం వల్లే భూకమతా లో లోపాలు ఉన్నాయని,వాటిని సరిది ద్దందుకే డిజిటల్ సర్వే చేయబోతున్నామని అధి కారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మండల కుమారస్వామి,రెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ కర్ర విజయ- భవన్ రెడ్డి,ఉప సర్పంచ్ రవీందం ,మాజీ ఉపసర్పంచ్ శరత్ రెడ్డి,తహసిల్దార్ ముద్దసాని రమేష్, ఎంపీడీవో ప్రభాకర్,డిఐ రత్నం ,ఏడి కిషన రావు,ఆర్ఐలు రేవెల్లి సతీష్, నరసయ్య ,ఏఈఓ గౌతమి, జిపిఓ రాము,ఇరిగేషన్ ఏఈ, వార్డు సభ్యులు,అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి పెండింగ్ దరఖాస్తులను నెలాఖరులోగా పరిష్కరించాలి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 16 జనం సాక్షి: భూభారతి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ భవేష్ మిశ్రా ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రధాన సమావేశ మందిరంలో బుధవారం ఆయన అన్ని మండలాల తహసిల్దార్లతో భూభారతి పెండింగ్ దరఖాస్తులు, ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం, ఇతర రెవెన్యూ అంశాలపై సమీక్ష జరిపారు. ఒక్కో మండలం వారీగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు ఎన్ని అని ఆరా తీస్తూ, వాటి పరిష్కారంలో జాప్యానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ దరఖాస్తులను సమగ్రంగా పరిశీలన జరుపుతూ ఈ నెలాఖరులోగా అన్నింటిని పరిష్కరిం చాలని కలెక్టర్ గడువు విధించారు. జూలై 31లోపు వచ్చిన అర్జీలలో ఏ ఒక్కటి కూడా పెండింగ్ లో ఉండకూడదని అన్నారు. దరఖాస్తుల పరిష్కారంలో అలసత్వం వహించే వారిపై శాఖాపర మైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చొరవ చూపాలని, సుదీర్ఘ కాలం నుండి పెండింగ్ లో ఉన్న అర్జీలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. దరఖాస్తుల పరిశీలన, పరిష్కారం, తిరస్కరణ విషయంలో పారదర్శకత, జవాబుదారీతనం పాటించాలని, అర్జీదారులు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా అర్హత కలిగిన ఆర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇసుక అందుబాటులో ఉండేలా చొరవ చూపాలని, ఇసుక కేటాయింపులో అక్రమాలకు తావు లేకుండా, మధ్య దళారుల ప్రమేయం లేకుండా గట్టి నిఘా కొనసాగించాలని కలెక్టర్ ఆదేశించారు. గృహ నిర్మాణాలు చేపడు తున్న లబ్ధిదారులను క్షేత్రస్థాయిలో సంప్రదించి, వారికి నిర్ణీత ధరకే ఇసుక కేటాయిం పు జరుగుతున్నాయా, లేదా అని ఆరా తీయాల న్నారు. ఎక్కడైనా అవకతవకలు జరుగుతున్నట్లు గుర్తిస్తే, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు ప్రక్రియను కూడా వేగవంతం చేయాలని, అర్హులైన వారికి లాటరీ విధానం ద్వారా ఇళ్లను కేటాయిం చాలని అన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ భుజంగరావు, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, డీఆర్ఓ గీత, ఆర్డీఓలు రాజేంద్ర కుమార్, విజయ కుమారి, అన్ని మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు

# గిరిజన భూ సమస్యలపై వివరాలు సేకరించిన హుస్సేన్ నాయక్




యైటింక్లైన్ కాలనీ (జనంసాక్షి)సెప్టెంబర్16: జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ బుధవారం రామగుండం నియోజకవర్గం లో పర్యటించారు. 8వ కాలనీ రాజీవ్ తండాలో గిరిజనుల భూ సమస్యలపై క్షేత్రస్థాయిలో వివరాలు సేకరించారు.గిరిజనులకు చెందిన సొంత భూముల విషయంలో సింగరేణి సంస్థ అధికారుల నుంచి ఎదురవుతున్న ఇబ్బందులను బాధితులు కమిషన్ సభ్యుడి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా భూ బాధితుల నుంచి సమస్యలకు సంబంధించిన పూర్తి వివరాలను హుస్సేన్ నాయక్ అడిగి తెలుసుకున్నారు.లంబడి తండాలో గిరిజనుల భూముల విషయంలో ఎలాంటి అన్యాయం జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షను ఎస్టీ కమిషన్ సభ్యుడు హుస్సేన్ నాయక్ ఆదేశించారు. షెడ్యూల్డ్ తెగలకు చెందిన బాధితులు తమ సమస్యలపై కమిషన్ సభ్యుడికి వినతిపత్రాలు అందజేశారు. పాలకుర్తి మండలంలో ఇటీవల జరిగినట్లు పేర్కొన్న భూముల తప్పుడు రిజిస్ట్రేషన్ల వ్యవహారంపైనా కమిషన్ సభ్యుడు చర్చించనున్నట్లు సమాచారం .అలాగే రామగుండం ఎన్టీపీసీ థర్మల్ కేంద్రం, రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ లో ఉద్యోగ భద్రత అంశాలపై సంబంధిత ఉన్నతాధికారులతో హుస్సేన్ నాయక్ ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. పర్యటనకు ముందు ఎన్టీపీసీ టౌన్షిప్లోని దేవాలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు.హుస్సేన్ నాయక్ వెంట పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ అరుణశ్రీ, బీజేపీ పెద్దపల్లి రామగుండం ఇన్చార్జి కందుల సంధ్యారాణితో పాటు పలువురు అధికారులు, ఎస్టీ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# డివైడర్లు లేక తరచూ ప్రమాదాలు

ముస్తాబాద్ సెప్టెంబర్ 16 (జనం సాక్షి )ముస్తాబాద్ మండలం పోతుగల్ రోడ్డులోని సోమశేఖర పిల్లల హాస్పిటల్ ముందు రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో తుర్కపల్లె గ్రామానికి చెందిన శ్యాగ జితేందర్ గాయపడ్డారు .స్థానికుల వివరాల ప్రకారం. మారుతి సుజుకి షోరూం నుంచి డబుల్ సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టారు. అయితే రోడ్డు నిర్మాణం పూర్తయినప్పటికీ,వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించేందుకు అవసరమైన రోడ్డు డివైడర్లను ఏర్పాటు చేయలేదు. దీంతో ఈ మార్గంలో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.డివైడర్లు లేకపోవడంతో రోడ్డుపై వాహనాలు అడ్డదిడ్డంగా రాకపోకలు సాగిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఇదే క్రమంలో జితేందర్ ప్రయాణిస్తున్న వాహనం అదుపుతప్పి స్కిడ్ అయి రోడ్డుపై అడ్డంగా పడటంతో ప్రమాదం జరిగినట్లు తెలిపారు.



ప్రమాదంలో జితేందర్కు గాయాలు కాగా,వెంటనే చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.డివైడర్లు లేక ప్రమాదాలకు కారణం..పోతుగల్ రోడ్డులోని ఈ ప్రాంతంలో డివైడర్లు లేకపోవడంతో తరచూ చిన్నా,పెద్ద ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ముఖ్యంగా ఆసుపత్రి సమీపంలో వాహనాల రాకపోకలు అధికంగా ఉండటంతో ప్రమాదాల ముప్పు మరింత పెరుగుతోందని చెబుతున్నారు. గ్రామస్తులు రోడ్డు నిర్మాణంతో పాటు వాహనదారుల భద్రతకు అవసరమైన డివైడర్లు,సూచిక బోర్డులు,రోడ్డు మార్కింగ్ తదితర భద్రతా చర్యలు కూడా చేపట్టాల్సిన అవసరం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు .అధికారులు వెంటనే స్పందించాలి.. ఈ ప్రాంతంలో జరుగుతున్న వరుస ప్రమాదాలను దృష్టిలో పెట్టుకుని సంబంధిత అధికారులు వెంటనే స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.రోడ్డుకు తగిన విధంగా డివైడర్లు ఏర్పాటు చేయడంతో పాటు,ప్రమాదాల నివారణకు అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగే పరిస్థితులు ఏర్పడక ముందే అధికారులు సమస్యను పరిష్కరించాలని, ముఖ్యంగా ఆసుపత్రి ముందు ప్రాంతంలో వాహనాల వేగాన్ని నియంత్రించే చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# తూంపల్లి నుంచి సాట్స్ హాకీ అకాడమీకి ఐదుగురు ఎంపిక

## రాష్ట్ర స్థాయికి దూసుకెళ్లిన క్రీడాకారులు




సిరికొండ సెప్టెంబర్ 16 (జనం సాక్షి ):గ్రామీణ ప్రాంత క్రీడాకారులు హాకీలో తమ ప్రతిభను చాటుతూ రాష్ట్ర స్థాయి అకాడమీకి ఎంపికై సత్తా చాటారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ స్టేట్ (సాట్స్) ఆధ్వర్యంలో నిర్వహించిన హాకీ అకాడమీ ఎంపికల్లో సిరికొండ మండలం తూంపల్లి గ్రామానికి చెందిన ఐదుగురు విద్యార్థులు ప్రతిభ కనబరిచి ఎంపికయ్యారు. ఒకే గ్రామానికి చెందిన ఐదుగురు క్రీడాకారులు రాష్ట్ర స్థాయి హాకీ అకాడమీకి ఎంపిక కావడంతో గ్రామంలో క్రీడాభిమానులు, విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆనందం వ్యక్తమవుతోంది.సాట్స్ నిర్వహించిన ఎంపికల్లో వివిధ ప్రాంతాల నుంచి క్రీడాకారులు పాల్గొనగా, తూంపల్లి విద్యార్థులు కఠినమైన పోటీని ఎదుర్కొని తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఇందులో బుఖ్య జలజా, బొల్లబోయిన జశ్వంత్, బాదావత్ చికిత, బుఖ్య అఖిల, బోడా రూపిక ప్రతిభ ఆధారంగా సాట్స్ హాకీ అకాడమీకి ఎంపికయ్యారు. గ్రామీణ వాతావరణం నుంచి వచ్చి రాష్ట్ర స్థాయి ఎంపికల్లో ప్రతిభ కనబరచడం వారి క్రీడా నైపుణ్యానికి, సాధనకు నిదర్శనంగా నిలిచింది.గ్రామీణ ప్రతిభకు గుర్తింపు హాకీ వంటి క్రీడల్లో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సరైన ప్రోత్సాహం, శిక్షణ, అవకాశాలు లభిస్తే వారు ఉన్నత స్థాయికి ఎదగగలరని ఈ ఎంపికలు మరోసారి చాటిచెప్పాయి. తూంపల్లి గ్రామం నుంచి ఒకేసారి ఐదుగురు విద్యార్థులు సాట్స్ హాకీ అకాడమీకి ఎంపిక కావడం గ్రామంలో క్రీడలకు ఉన్న ఆసక్తిని, విద్యార్థుల ప్రతిభను చాటిచెప్పే అంశంగా నిలిచింది.ఎంపికైన విద్యార్థులను తూంపల్లి గ్రామ సర్పంచ్ రాజేందర్, ఉప సర్పంచ్ శ్రీకాంత్, ఏఏపీసీ చైర్మన్ లతా, నిజామాబాద్ హాకీ అసోసియేషన్ అధ్యక్షుడు విశాఖ గంగారెడ్డి, కార్యదర్శి రమణ, సిరికొండ మండల ఎంఈఓ పి. రాములు, ఎఫ్ఎసీ హెచ్ఎం మనోహర్తో పాటు ఉపాధ్యాయ బృందం అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తూంపల్లి వంటి గ్రామీణ ప్రాంతం నుంచి ఐదుగురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి హాకీ అకాడమీకి ఎంపిక కావడం గ్రామానికి మాత్రమే కాకుండా సిరికొండ మండలం, నిజామాబాద్ జిల్లాకు గర్వకారణమని అన్నారు. విద్యార్థులు క్రీడలతో పాటు చదువులోనూ రాణిస్తూ తమ ప్రతిభను మరింతగా మెరుగుపరుచుకోవాలని సూచించారు.సాట్స్ హాకీ అకాడమీలో లభించే శిక్షణ, సాధన అవకాశాలను సద్వినియోగం చేసుకుని క్రీడా రంగంలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధనతో హాకీలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని తూంపల్లి గ్రామంతో పాటు సిరికొండ మండలం, నిజామాబాద్ జిల్లాకు, తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ ఎంపికైన ఐదుగురు క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు .విద్యార్థుల ఎంపికతో తూంపల్లి గ్రామంలో క్రీడలకు మరింత ప్రోత్సాహం లభించడంతో పాటు, ఇతర విద్యార్థుల్లోనూ క్రీడల పట్ల ఆసక్తి పెరుగుతుందని స్థానికులు పేర్కొన్నారు.

# మురుగునీటి సమస్యకు చెక్

సిరికొండ మండలం, సెప్టెంబర్ 16 (జనం సాక్షి):కాలనీలో చాలాకాలంగా వేధిస్తున్న మురుగునీటి సమస్యకు పరిష్కారం చూపే దిశగా గ్రామపంచాయతీ చర్యలు చేపట్టింది. మురుగునీరు నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో నూతన సీసీ మురుగు కాలువ నిర్మాణానికి బుధవారం భూమిపూజ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మల్లెల సాయి చరణ్ భూమిపూజ చేసి పనులకు శ్రీకారం చుట్టారు.మురుగునీరు సక్రమంగా వెళ్లేందుకు కాలువ సౌకర్యం లేకపోవడంతో కాలనీలో నీరు నిలిచిపోయి పారిశుద్ధ్య సమస్యలు తలెత్తుతున్నాయి. దీంతో ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సీసీ మురుగు కాలువ నిర్మాణాన్ని చేపట్టారు. కాలువ నిర్మాణం పూర్తయితే మురుగునీరు నిల్వ ఉండకుండా సక్రమంగా బయటకు వెళ్లే అవకాశం ఏర్పడనుంది.ఈ సందర్భంగా సర్పంచ్ మల్లెల సాయి చరణ్ మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. కాలనీ వాసుల సమస్యను పరిష్కరించేందుకు చేపట్టిన ఈ పనిని నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేస్తామని పేర్కొన్నారు. గ్రామంలో అవసరమైన అభివృద్ధి పనులను దశలవారీగా చేపడతామని అన్నారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ గ్యామ శోభన్, కార్యదర్శి వినిల్, జీపీఓ మాణిక్యం, వార్డు సభ్యులు యెల్లయ్య, అశ్విని, లత, మురళి, సునీత, రంజిత్, అమృత, తిరుపతి, కరబార్, ప్రవీణ్తో పాటు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# దివ్యాంగ విద్యార్థుల మండల స్థాయి గేమ్స్ బహుమతులు పంపిణీ




ముస్తాబాద్ సెప్టెంబర్ 16 (జనం సాక్షి)ముస్తాబాదు మండలంలోని ఎం ఆర్ సి ,నందు బుధవారం దివ్యాంగ విద్యార్థిని విద్యార్థులకు ప్రాథమిక స్థాయి , సెకండరీ స్థాయి స్థాయిలో. పరుగు పందెం . మ్యూజికల్ చైర్ . కవర్ రింగ్ డ్రాయింగ్ . డ్యాన్సింగ్ ఆటలు నిర్వహించడం జరిగింది గెలుపొందిన విద్యార్థులకు మండల విద్యాధికారీ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముస్తాబాదు మండల విద్యాధికారి అంబటి రవీందర్ , గౌతమి, విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఎం ఆర్ సి సిబ్బంది శ్రీకాంత్ రెడ్డి, రాజేందర్,రమణ దేవి, తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ గన్నేరువరం ఆధ్వర్యంలో విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ




గన్నేరువరం, సెప్టెంబర్ 16 (జనంసాక్షి):లయన్స్ క్లబ్ ఆఫ్ గన్నేరువరం ఆధ్వర్యంలో విద్యార్థులకు స్పోర్ట్స్ టీ-షర్ట్స్, షార్ట్స్ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బుధవారం కరీంనగర్ లోని డా. బి.ఆర్. అంబేద్కర్ స్టేడియంలో జరుగుతున్న 70 వ ఎస్ జి ఎఫ్ కరీంనగర్ డిస్ట్రిక్ట్ లెవెల్ ఛాంపియన్ షిప్ 2026-27 సంవత్సరానికి గాను వెళ్తున్న గన్నేరువరం 8,9,10వ తరగతి విద్యార్థులు, అండర్-14 మరియు అండర్-17 విభాగాలకు చెందిన కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్ క్రీడాకారులు మొత్తం 35 మంది విద్యార్థినీ, విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తులను అందజేశారు. కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో జరిగిన ఈ కార్యక్రమం లో గన్నేరువరం మండల విద్యాధికారి కె. రామయ్య,పీఈటీ ప్రవీణ, జంగపల్లి పీఈటీ, స్కూల్ చైర్మన్ బుర్ర మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో లియో డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ లయన్ బూర శ్రీనివాస్ మరియు డిస్ట్రిక్ట్ క్యాబినెట్ మెంబర్స్ లయన్ గంప వెంకన్న, లయన్ బొడ్డు సునీల్, లయన్ జీల ఎల్లయ్య కలిసి విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తులు అందజేశారు తదితరులు పాల్గొన్నారు

## గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీలను రద్దు చేయాలి



**గన్నేరువరం, సెప్టెంబర్ 16 (జనంసాక్షి):** పేదలకు అందని ఇందిరమ్మ ఇండ్లు. గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీల పేరుతో ఇల్లు ఇప్పిస్తానని అమాయకుల దగ్గర డబ్బులు ఇస్తేనే ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని చెప్పి వసూలు చేస్తున్నారు. ఇల్లు లేని నిరుపేదలు ఇల్లు వస్తుందనే ఆశతో డబ్బులు ఇస్తున్నారు, అయినా ఇండ్లు రాకపోవడంతో లబోదిబో మంటున్నారు. మానకొండూరు నియోజకవర్గం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ నిరుపేదలకు పెద్దపీట వేస్తూ పేదలకు ఇండ్లు ఇవ్వాలని దృఢ సంకల్పంతో ఉన్నప్పటికీ, గ్రామాలలో ఉన్నటువంటి కాంగ్రెస్ లీడర్లు, కమిటీ సభ్యులు కలిసి ఎమ్మెల్యే ని తప్పుదోవ పట్టిస్తూ పేదల ఉసురు పోసుకుంటున్నారు. వెంటనే గ్రామాలలో ఉన్నటువంటి నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను ఇప్పించాలి. మండల అధికారులకు అధికారాలు ఇచ్చి గ్రామ సర్పంచుల సహకారంతో పేదవాళ్లను సెలెక్ట్ చేసి వారికి ఇండ్లను వెంటనే మంజూరు చేయాలని కోరుతున్నాం. గ్రామాలలో ధనవంతులకు ఇల్లు వచ్చి పేదవాళ్లకు రాకపోతే ప్రతి గ్రామంలో, ప్రతి మండల కేంద్రంలో అధికారులను నిలదీస్తాం, పేదల పక్షాన నిలబడతాం. గ్రామ సభలు పెట్టి ఇల్లు లేని నిరుపేదలందరికీ వెంటనే ఇండ్లను మంజూరు చేయాలి. పేదలకు ఇండ్లు ఇవ్వకపోతే వారి పక్షాన ఉండి భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుంది, వారికి సంక్షేమ పథకాలు అందే వరకు పోరాటాలు చేస్తామని సొల్లు అజయ్ వర్మ డిమాండ్ చేశారు.

## శబ్ద కాలుష్యం పబ్లిక్ న్యూసెన్స్‌కు కారణమైన బుల్లెట్ బైక్ సీజ్



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 16 జనం సాక్షి:** బాల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలో అర్ధరాత్రి వేళ బుల్లెట్ ద్విచక్ర వాహనానికి శబ్ద కాలుష్యానికి కారణమయ్యే సైలెన్సర్‌ను అమర్చుకొని, ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా నిర్లక్ష్యంగా వాహనం నడుపుతూ పబ్లిక్ న్యూసెన్స్‌కు కారణమైన వ్యక్తిపై బాల్కొండ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే అర్ధరాత్రి సమయంలో అధిక శబ్దంతో బుల్లెట్ బైక్‌ను నడుపుతూ వీధుల్లో తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న విషయాన్ని గుర్తించిన పోలీసులు వెంటనే స్పందించి , సదరు వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం పబ్లిక్ న్యూసెన్స్ మరియు శబ్ద కాలుష్యానికి కారణమైన బుల్లెట్ ద్విచక్ర వాహనాన్ని ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసి సీజ్ చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య మాట్లాడుతూ వాహనాలకు అధిక శబ్దాన్ని ఉత్పత్తి చేసే లేదా నిబంధనలకు విరుద్ధంగా మార్చిన సైలెన్సర్లను అమర్చుకోవడానికి ఎలాంటి అనుమతి లేదని స్పష్టం చేశారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో అధిక శబ్దంతో వాహనాలు నడుపుతూ ప్రజలకు ఇబ్బంది కలిగించడం, భయాందోళనలకు గురిచేయడం , పబ్లిక్ న్యూసెన్స్‌కు పాల్పడటం వంటి చర్యలను ఏమాత్రం ఉపేక్షించబోమని హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా సైలెన్సర్లు అమర్చుకున్న వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు ప్రశాంతమైన వాతావరణం కల్పించడం, ముఖ్యంగా రాత్రి వేళల్లో శబ్ద కాలుష్యాన్ని నియంత్రించడం పోలీస్ శాఖ ప్రధాన బాధ్యతల్లో ఒకటని పోలీస్ కమిషనర్ తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ, ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా వాహనాలను నడపకుండా పోలీస్ శాఖకు సహకరించాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

# యువతి మృతిపై సమగ్ర దర్యాప్తు చేయాలి

**కాలనీ (జనంసాక్షి)సెప్టెంబర్ 16:** ప్రేమ పేరుతో వేధింపులకు గురై యువతి మృతి చెందిన ఘటనపై సమగ్ర దఓర్యాప్తు జరిపి, బాధ్యులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ ఘటనకు సంబంధించి సీసీసీ నస్పూర్ పాలిటెక్నిక్‌లో లెక్చరంగా పనిచేస్తున్న జెట్టి నవీన్, సింగరేణి 2 ఇంక్లైన్ మైన్‌లో ఓవర్‌మన్‌గా విధులు నిర్వహిస్తున్న బొమ్మకంటి రవికుమార్‌పై వచ్చిన ఆరోపణలను పూర్తిగా విచారించాలని కోరింది. పేద దళిత కుటుంబానికి చెందిన యువతి ఉన్నత చదువులు చదివి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని కలలు కన్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకోవడం బాధాకరమని అసోసియేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. యువతి మృతికి దారితీసిన పరిస్థితులపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టి, వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరారు .యువతి దళిత మహిళ కావడంతో ఘటనకు సంబంధించిన వాస్తవాలను పూర్తిగా పరిశీలించి, వర్తించే అంశాలపై చట్టపరమైన పరిశీలన చేసి, నిబంధనల ప్రకారం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే యువతి మృతికి ఎవరైనా ప్రేరేపణ లేదా ఇతర నేరపూరిత చర్యలకు పాల్పడినట్లు దర్యాప్తులో తేలితే, సంబంధిత చట్టాల ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు .ఓవర్‌మన్‌పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి సింగరేణిలో శిక్షణ కోసం వచ్చిన యువతికి అవకాశాలు చూపిస్తామని చెప్పి ప్రేమ పేరుతో వేధింపులకు గురిచేసినట్లు వచ్చిన ఆరోపణలపై సింగరేణి యాజమాన్యం ప్రత్యేక దృష్టి సారించాలని అసోసియేషన్ కోరింది. ఆరోపణలపై అంతర్గతంగా విచారణ జరిపి, తప్పిదం నిర్ధారణ అయితే సంబంధిత ఓవర్‌మన్‌పై శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. ఈ ఘటనపై సింగరేణి విజిలెన్స్ అధికారులు కూడా సమగ్రంగా విచారణ చేపట్టాలని కోరారు. సంస్థలో పని చేస్తున్న మహిళా ఉద్యోగులు, శిక్షణార్థులకు భద్రత, రక్షణ ఉంటుందనే నమ్మకం కలిగించేలా ఉన్నత యాజమాన్యం తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. భవిష్యత్తులో సింగరేణిలో పనిచేసే లేదా శిక్షణ పొందే మహిళలకు ఎలాంటి వేధింపులు ఎదురుకాకుండా ప్రత్యేక రక్షణ చర్యలు, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. సొప్పదండి దుర్గా ప్రసాద్, జనరల్ సెక్రటరీ, గద్దం శంకర్, సినిగరపు అశోక్, రాకేష్, దొరబాబు, అనిల్.



# పెద్ద వాల్గోట్ పాఠశాలలో విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ



**సిరికొండ మండలం, సెప్టెంబర్ 16 (జనం సాక్షి):** సిరికొండ మండలం పెద్ద వాల్గోట్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పాఠశాల యూనిఫాంలను బుధవారం పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ పిట్ల వనిత నర్సింగ్ పాఠశాలకు హాజరై విద్యార్థులకు యూనిఫాంలను అందజేశారు. యూనిఫాంలు అందుకోవడంతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పిట్ల వనిత నర్సింగ్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు విద్యే బలమైన పునాది అని, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి మెరుగైన విద్యతో పాటు అవసరమైన సౌకర్యాలు అందేలా కృషి చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని అన్నారు. చిన్ననాటి నుంచే విద్యార్థులు క్రమశిక్షణ, సమయపాలన అలవర్చుకుని చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. యూనిఫాం కేవలం దుస్తులు మాత్రమే కాదని, విద్యార్థుల్లో సమానత్వం, క్రమశిక్షణ, పాఠశాల పట్ల బాధ్యతా భావాన్ని పెంపొందించే సాధనమని పేర్కొన్నారు. విద్యార్థులు అందిన సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని విద్యలో ముందుకు సాగాలని, తమ తల్లిదండ్రులు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడంతో పాటు వారికి మెరుగైన వాతావరణం కల్పించేందుకు గ్రామపంచాయతీ తరపున అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ విద్యార్థులను ప్రోత్సహిస్తే వారి ప్రతిభ మరింత వెలుగులోకి వస్తుందని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ వారి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు ఏవన్ సర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ మొదటి వారం నుండే కొనుగోలు కేంద్రాలు అందుబాటులోకి



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 16 జనం సాక్షి:** ఖరీఫ్ 2026-27 సీజన్ ధాన్యం సేకరణకు, సేకరించిన ధాన్యాన్ని జాగ్రత్తగా నిల్వ చేసేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ భవేష్ మిశ్రా ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రధాన సమావేశ మందిరంలో బుధవారం సంబంధిత శాఖల అధికారులతో, తహసీల్దార్లతో కలెక్టర్ ఖరీఫ్ ధాన్యం సేకరణ అంశంపై సమీక్ష జరిపారు. ఈసారి జిల్లాలో 4.35 లక్షల ఎకరాల విస్తీర్ణంలో వరి సాగు చేస్తున్నారని, 12లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నామన్నారు. ఇందులో 6.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించాలని లక్ష్యంగా నిర్దేశించామని కలెక్టర్ సూచించారు. ఇందుకోసం జిల్లాలో ఈసారి అన్ని ప్రాంతాల్లో రైతులకు అందుబాటులో ఉండేలా 736 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. గత రబీలో 660 కేంద్రాలు కొనసాగగా, ఈసారి అదనంగా 76 కేంద్రాలను కొత్తగా ఏర్పాటు చేయనున్నామని తెలిపారు .రాష్ట్రం లోనే మొట్టమొదటగా నిజామాబాద్ జిల్లాలో ధాన్యం దిగుబడులు చేతికి అందనున్న దృష్ట్యా, అక్టోబర్ మొదటి వారం నుండే రైతులకు కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి కొనుగోలు కేంద్రంలో తగిన సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ సూచించారు. గన్నీ బస్తాలు, తేమ కొలిచే యంత్రాలు, వేయింగ్ మెషీన్లు, టార్పాలిన్లు సరిపడా సంఖ్యలో అందుబాటులో ఉండేలా ముందుగానే ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. తగిన సదుపాయాలు సమకూర్చుకుని ఆన్లైన్ లో వివరాలు అప్లోడ్ చేసిన తరువాతనే ట్యాబ్ అందుబాటులోకి వస్తుందని ఈ సందర్భంగా కలెక్టర్ స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించిన ధాన్యాన్ని ఈసారి రైస్ మిల్లులకు పంపే అవకాశం లేనందున ధాన్యాన్ని జాగ్రత్తగా భద్రపర్చేందుకు అవసరమైన గిడ్డంగులు, అనువైన స్థలాలను గుర్తించాలని కలెక్టర్ ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ గిడ్డంగులతో పాటు మార్కెట్ కమిటీ గోడౌన్ లు, ప్రైవేట్ గిడ్డంగులను ధాన్యం నిల్వ కోసం క్షేత్రస్థాయిలో పక్కాగా పరిశీలన చేయాలని కలెక్టర్ సూచించారు. ఎక్కడ కూడా ధాన్యం నిల్వ చేసే విషయంలో ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగానే ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అన్నారు. అవసరమైన పక్షంలో ధాన్యం భద్రపర్చేందుకు వీలుగా మూతపడిన రైస్ మిల్లులు, పరిశ్రమలతో పాటు ఫంక్షన్ హాళ్లు, అనువైన ఖాళీ స్థలాలను కూడా గుర్తించాలని తహసీల్దార్లకు సూచించారు. సంబంధిత శాఖల అధికారులు అందరూ సమన్వయంతో పని చేస్తూ, ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా జరిగేలా చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ హితవు పలికారు. సమావేశంలో అదనపు కలెక్టర్ భుజంగరావు, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, డీఆర్ఓ గీత, ఆర్డీఓలు రాజేంద్ర కుమార్, విజయ కుమారి, డీఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీఎం ప్రవీణ్, డీసీఓ శ్రీనివాస్ రావు, సంబంధిత శాఖల అధికారులు, అన్ని మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

# తెలంగాణ యూనివర్సిటీలో ప్రపంచ ఓజోన్ దినోత్సవం

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 16 జనం సాక్షి:**తెలంగాణ యూనివర్సిటీ జాతీయ సేవా పథకం యూనిట్--2 ఆధ్వర్యంలో ప్రపంచ ఓజోన్ దినోత్సవం--2026ను బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అనే ఇతివృత్తంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్ ఎస్ ఎస్ యూనిట్ వాలంటీర్స్ ఓజోన్ పొర పరిరక్షణ, పర్యావరణ సమతుల్యత, వాతావరణ మార్పుల నియంత్రణలో ప్రతి ఒక్కరి బాధ్యతపై అవగాహన కల్పించారు.ముఖ్యంగా హైడ్రోఫ్లోరో కార్బన్స్ వినియోగాన్ని దశలవారీగా తగ్గించడం, శీతలీకరణ రంగంలో ఇంధన సామర్థ్యాన్ని పెంపొందించడం, ఓజోన్ పొర పునరుద్ధరణకు అంతర్జాతీయ సహకారాన్ని కొనసాగించడం వంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఓజోన్ పొర రక్షణ ముఖ్యంగా విద్యార్థులు తమ భుజాలపై



వేసుకుని భావితరాలకు ఆరోగ్యకరమైన భవిష్యత్ ఇవ్వాలని ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్స్ పిలుని చ్చారు.ఈ కార్యక్రమంలో యూనిట్--2 ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. అహ్మద్ అబ్దుల్ హలీమ్ ఖాన్, ప్రొఫెసర్ ఎం. అరుణ, ప్రొఫెసర్ బి. విద్యా వర్ధిని, డా. ఎ. మహేందర్, డా. కె. కిరణ్మయి, డా. జావెరియా ఉజ్మా, డా. డి. శ్రీనివాస్, డా. వి. జలందర్, డా. డి. ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినికి ఎంబీబీఎస్ మెడికల్ సీటు

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 16 జనం సాక్షి:**నిజామాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో బైపిసి చదివిన విద్యార్థిని మదీహ షేవార్ కు నిర్మల్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు లభించింది.2024బి26 విద్య సంవత్సరంలో నిజామాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో బైపిసి ఇంగ్లీష్ మీడియం లో చదివిన మదీహ షేవార్ ప్రతిభా వంతురాలని కళాశాల ప్రిన్సిపాల్ గంధం బుద్ధిరాజ్ అన్నారు. తమ కళాశాల నుండి నీట్ పరీక్షకు హాజరైన మధిహ కు రాష్ట్ర స్థాయిలో 2,959 ర్యాంక్ సాధించిందని, జాతీయ స్థాయిలో1,57,807 ర్యాంక్ సాధించిందని ప్రిన్సిపల్ తెలియజేశారు.మదిహ ను ఆదర్శంగా తీసుకొని కళాశాల విద్యార్థినిలు బాగా చదువుతూ మంచి ర్యాంకులు సాధించి భవిష్యత్తులో స్థిరపడాలని ఉద్బోధించారు.ఈ సందర్భంగా బుధవారం కళాశాల లో అధ్యాపక, అధ్యాపకేతర బృందం తరఫున ప్రిన్సిపాల్ మధిహ షేవార్ ను శాలువ తో సత్కరించి పుష్పగుచ్ఛం అందించారు. భవిష్యత్ లో మంచి డాక్టర్ గా వచ్చి నిజామాబాద్



ప్రజలకు వైద్య సేవలను అందించాలని ప్రిన్సిపల్ గంధం బుద్ధిరాజ్ ఆకాంక్షించారు.విద్యార్థిని మధిహ షేవార్ మాట్లాడుతూ తన అభ్యున్నతికి కృషి చేసిన ప్రిన్సిపాల్ కు, అధ్యాపక బృందం మంజులవాని (కెమిస్ట్రీ) , మురళి (ఫిజిక్స్) , అర్చన (జువలాజి), అర్చన(బోటనీ) లకు కృతజ్ఞతలు తెలిపారు. తనను ప్రోత్సహించిన అధ్యాపకులు మహమ్మద్ ఫరీస్ ఉద్దీన్(కెమిస్ట్రీ), షాజీయా బాదర్(ఫిజిక్స్), అనిస్ ఫాతిమ(జూలజి), సురయా ఆఫ్రిన్ (బోటనీ), ఫహీం ఉద్దీన్ లకు కృతజ్ఞతలు తెలిపారు.మధిహ తండ్రి ఇనాయత్ అలీ మాట్లాడుతూ కళాశాలలో అధ్యాపకుల బృందం బాగా కృషి చేసి బోధించడం తనకెంతో సంతోషాన్ని కలిగిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుల సంఘం అధ్యక్షులు నర్సయ్య, కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# వినాయక మండపాన్ని సందర్శించిన కలెక్టర్ ఎస్పీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 16:( జనం సాక్షి)** వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా కామారెడ్డి ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సందర్శించారు. ఈ సందర్భంగా వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నైవేద్యం సమర్పించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వినాయక చవితి ఉత్సవాలను ప్రజలు భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని కోరారు. పండుగ వేడుకల సందర్భంగా ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా పోలీసు అధికారులు తీసుకుంటున్న చర్యలను ఆయన అభినందించారు. ప్రజలు పోలీసు శాఖకు పూర్తి సహకారం అందిస్తూ వినాయక ఉత్సవాలను ఆనందోత్సాహాల మధ్య ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, ట్రాఫిక్ పోలీసు అధికారులు, సిబ్బంది, ఇతర పోలీసు అధికారులు, భక్తులు పాల్గొన్నారు.గణేష్ నిమజ్జన రూట్ మ్యాప్ పరిశీలన వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకుని చేపట్టాల్సిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిమజ్జనం కోసం రూపొందించిన రూట్ మ్యాప్‌ను ప్రత్యేక బస్సులో ప్రయాణిస్తూ పరిశీలించి, ఆయా మార్గాల్లో అవసరమైన ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు.గణేష్ విగ్రహాల ఊరేగింపు




సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని వారు సూచించారు. ప్రధాన రహదారులపై ట్రాఫిక్ నియంత్రణ, అవసరమైన చోట్ల ట్రాఫిక్ మళ్లింపులు, భద్రతా ఏర్పాట్లు పటిష్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భక్తులతో పాటు వాహనదారులకు కూడా ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు.గణేష్ నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, సజావుగా జరిగేలా పోలీసు, రెవెన్యూ, మున్సిపల్‌తో పాటు ఇతర సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్, ఎస్పీ పేర్కొన్నారు. నిమజ్జనం సందర్భంగా ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలను పటిష్టంగా అమలు చేయాలని ఆదేశించారు.గణేష్ నిమజ్జన కార్యక్రమంలో ప్రజలు పోలీసు, రెవెన్యూ, మున్సిపల్ తదితర శాఖల అధికారులకు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర కోరారు. అందరి సహకారంతో నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి, మున్సిపల్ కమిషనర్ పర్వతాలు, తహసీల్దార్ హిమబిందు, సీఐ నరహరి, ట్రాఫిక్ పోలీసు అధికారులు, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణనాథునికి ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం




**రుద్రంగి, సెప్టెంబర్ 16 (జనం సాక్షి)**రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా పాఠశాలలో ప్రతిష్ఠించిన మట్టి గణనాథునికి పాఠశాల యాజమాన్యం ప్రత్యేక పూజలు నిర్వహించింది.ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు, సిబ్బందికి పాఠశాలలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పాఠశాల డైరెక్టర్లు, కరస్పాండెంట్ మాట్లాడుతూ.. విద్యార్థులందరికీ ఎలాంటి విఘ్నాలు కలగకుండా మంచి విద్యాబుద్ధులు, జ్ఞానం ప్రసాదించాలని గణనాథుడిని ప్రార్థించినట్లు తెలిపారు .పాఠశాల ప్రిన్సిపాల్ హరినాథ్ రాజు మాట్లాడుతూ సాంప్రదాయ, ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించేందుకు ప్రోత్సహించిన పాఠశాల యాజమాన్యానికి, కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సహకరించిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి గణపతులను ప్రోత్సహించి పూజించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు తీపిరెడ్డి వెంకట్ రెడ్డి ఎర్రం గంగానర్సయ్య పడాల సురేష్ కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్, ప్రిన్సిపాల్ హరినాథ్ రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు వెళ్లే దారి అధ్వాన్నంగా మారిందని బీఆర్ఎస్ నాయకుల ఆగ్రహం



**రుద్రంగి సెప్టెంబర్ 16 (జనం సాక్షి)**రుద్రంగి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలకు వెళ్లే దారి చినుకు పడితే చిత్తడిగా మారడంతో అటువైపు వెళ్లే రైతులు, విద్యార్థులు,వారి తల్లిదండ్రులు,గౌడ కులస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బీఆర్ఎస్ వార్డు మెంబర్లు చెప్యాల గణేష్, ఉప్పలటి గణేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం రైతులతో కలిసి బురదమయంగా మారిన దారిని వారు పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాఠశాల నుండి మెయిన్ రోడ్డు వరకు సీసీ రోడ్డు పనులు పూర్తయ్యాయని, కానీ మధ్యలో ఉన్న కల్వర్టు వద్ద పైప్ లైన్ వేయడం మరిచిపోవడంతో వర్షం పడినప్పుడు ఆ దారి మొత్తం బురదమయంగా మారి వాహనదారులకు ఇబ్బందిగా మారుతోందని అన్నారు.వెంటనే అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి కల్వర్టు వద్ద పైప్ లైన్ నిర్మించాలని డిమాండ్ చేశారు .అలాగే ఆ దారిలో కొబ్బరికాయలు,నిమ్మకాయలు చేతబడి చేసినట్లు పడేయడంతో విద్యార్థులు భయాందోళనలకు గురవుతున్నారని,పాఠశాల ప్రాంతంలో ఇటువంటి పనులు చేయడం మానుకోవాలని సూచించారు. కల్వర్టు వద్ద పైప్ లైన్ వేయడం వల్ల ఆ ప్రాంత రైతులకు, విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, గౌడ కులస్తులకు మేలు జరుగుతుందని, కల్వర్టు నిర్మాణంలో జాప్యం చేయడం సరికాదని అన్నారు.



## మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన రెడ్డి యువజన సంఘం సభ్యులు



**చొప్పదండి ,సెప్టెంబర్ 16( జనం సాక్షి):** చొప్పదండి రెడ్డి యువజన సంఘం నూతన అధ్యక్షుడు కొత్త గంగారెడ్డి ఆధ్వర్యంలో నూతన కమిటీ సభ్యులు కేంద్ర సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు సంఘం చేపట్టబోయే కార్యక్రమాలు, యువత అభివృద్ధి , సంఘం బలోపేతానికి సంబంధించిన అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.దీనిపై స్పందించిన కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గారు, చొప్పదండి రెడ్డి యువజన సంఘం అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని, సంఘం చేపట్టే మంచి కార్యక్రమాలకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. యువత సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో చొప్పదండి బీజేపీ పట్టణ అధ్యక్షులు చిల్ల శ్రవణ్ కుమార్,08 వార్డు కౌన్సెలర్ రాజన్నల రాజు,10 వార్డు కౌన్సిలర్ గుర్రం సుజిత్ రెడ్డి,రెడ్డి యువజన సంఘం నూతన అధ్యక్షుడు కొత్త గంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి గుర్రం చంద్ర శేఖర్ రెడ్డి , కోశాధికారి యశ్వంత్ రెడ్డి నూతన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## వాడ వాడలో కొలువుదీరిన గణనాథులకు ప్రత్యేక పూజలో పాలుగోన్న మహిళలు



**కథలాపూర్ సెప్టెంబర్ 16 (జనం సాక్షి)**కథలాపూర్ మండలంలోని 19 గ్రామాలలో వాడ వాడలో కొలువుదీరిన గణనాథులకు ప్రత్యేక పూజలో పాలు హోదాలో ఉన్న నాయకులు పాలుగోనడం జరిగింది. భూషణరావుపేట గ్రామంలో రాయల్ రెడ్డి యూత్ ఆధ్వర్యంలో కుంకుమ అర్చన పూజ కార్యక్రమంలో మహిళలు భక్తి శ్రద్ధ లతో పాలొగొన్నారు. మరియు కింగ్స్ రైడర్స్ యూత్ ఆధ్వర్యంలో కొలువుదీరిన గణనాథునికి ప్రత్యేక పూజలు చేసి మహా అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం చేయడం జరిగింది. రైడర్స్ యూత్ సభ్యులు వర్షాలు బాగా పడాలని రైతులు మంచి పంటలు పండలని గణేశుని కోరుకోవడం జరిగింది. యూత్ అధ్యక్షుడు వరుణ్, సుజిత్ మరియు సభ్యులు లక్కీ,శ్రవణ్, ఆదిత్య,హితన్ మరియు పంతులు వెంకటేశ్వర్ ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించరూ మహిళలు పూజలో పాలుగొని ఆ గణేష్ ఆశీర్వాదాలు తీసుకొని మహా అన్న ప్రసాదం లో పాలుగొని భక్తులకు వితరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో గ్రామ అధికారులు ప్రజలు పాలుగోన్నారు.

## పోషణ మాసంలో పెగ్గర్ల అంగన్వాడి లో పోషక ఆహారంపై అవగాహన

**కథలాపూర్ సెప్టెంబర్ 16 (జనం సాక్షి )** కథలాపూర్ మండలంలోని పెగ్గర్ల గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో పోషక మాసంలో పోషక విలువల గురించి ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీమతి హైమది బేగం ఆధ్వర్యంలో మరియు గ్రామ సర్పంచి శ్రీమతి కుంటాల లక్ష్మి నరేష్ అంగన్వాడి కేంద్రంలో లభించే బాలమృతం గురించి లభించే ఆహార పదార్థాలు పప్పు దినుసులు కూరగాయలు ఆకుకూరలు పండ్లు పాలు కోడిగుడ్లు చేపలు వీటన్నింటిలో లభించే విటమిన్లు పోషకాలు గురించి వివరించడం జరిగింది ఈ కార్యక్రమం లో గర్భిణీలు బాలింతలు అంగన్వాడీ టీచర్ పాల్గొనడం జరిగింది.

# మధ్యాహ్నం భోజనం చేయుటకు విద్యార్థులకు స్టీల్ ప్లేట్ల పంపిణీ



**జమ్మికుంట,సెప్టెంబర్ 16 (జనం సాక్షి ):** హుజురాబాద్ మండలానికి చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు తేదీ 16 - 9 - 2026 బుధవారం రోజున జమ్మికుంట పట్టణం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ( బాలికలు) నందు ఈ విద్యా సంవత్సరము 6 వ తరగతిలో నూతనంగా ప్రవేశం పొందిన 24 మంది విద్యార్థులకు ట్రస్టు నిర్వాహకులు,సామాజిక కార్యకర్త డాక్టర్ గంగిశెట్టి జగదీశ్వర్,పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు ఎస్.రమాదేవి చేతుల మీదగా విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు మాట్లాడుతూ మధురమ్మ ట్రస్ట్ వారు ప్రతి సంవత్సరము ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం చేయుటకు స్టీల్ ప్లేట్లు,పరీక్ష ప్యాడ్లు,గణితము,సైన్స్ లలో టాలెంట్ టెస్టులు నిర్వహించడం,చేతిరాత పోటీలు,పదవ తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు మెరిటోరియస్ అవార్డులు ఇవ్వడం,ఆర్ఫాన్ విద్యార్థులకు నోట్ బుక్కులు, డిక్షనరీలు ఇవ్వడం లాంటి చాలా కార్యక్రమాలతో పాటు సమాజంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని,మధురమ్మ ట్రస్ట్ సేవలు వెలగట్టలేమని, మా పాఠశాలలో నూతనంగా ప్రవేశం పొందిన విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు పంపిణీ చేసినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.ట్రస్టు నిర్వాహకులు మాట్లాడుతూ ప్రభుత్వ సెక్టార్ పాఠశాలలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూనే ఈ మధ్య కాలం లోనే పెద్ద మొత్తంలో చీరలను మధ్యాహ్న భోజన కార్మికులకు,మున్సిపల్ మహిళా కార్మికు లకు ,అంగన్వాడి ఆయాలకు,గ్రామాలలోని పేద వృద్ధ మహిళలకు పెద్ద మొత్తంలో పంపిణీ చేశానని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బి.వెంకటేశ్వర్లు,బి.భాగ్యలక్ష్మి, సిహెచ్. రామ్ కుమార్, ఎన్.కర్ణ,ఇందిరా, శ్రీధర్,వీరాచారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలురు లో ఫ్రెషర్స్ డే వేడుకలు




**గోదావరిఖని, జనంసాక్షి** :ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలురు) గోదావరిఖనిలో ప్రిన్సిపాల్ సంజీవ్ అధ్యక్షతన ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో పాల్గొన్న నగర మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ నేను కూడా ఈ కళాశాలలోనే చదువుకుని ఒక నగర ప్రథమ పౌరుడిగా ఉన్నందుకు గర్వపడుతున్నానని విద్యార్థులు కూడా మంచిగా చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని తెలియజేశారు, తరువాత స్థానిక ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ మనాలి ఠాగూర్ మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు గురి కాకుండా మంచి లక్ష్యాన్ని పెట్టుకుని దానిని సాధించేంతవరకు విశ్రమించకుండా శ్రమించాలని తెలియజేశారు, అలాగే పెద్దపెల్లి జిల్లా డి ఐ ఈ ఓ కల్పన మాట్లాడుతూ మన రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం నుండి విద్యార్థులకు ఉదయం అల్పాహారం మధ్యాహ్నం మధ్యాహ్న భోజనం మరియు ఉచిత నోట్బుక్ లు ద్రుస్తులు ఇస్తున్నారు. అవకాశాలను విద్యార్థులు ఉపయోగించుకొని మంచి ఫలితాలను సాధించి మీ కళాశాలకు మీ తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అన్నారు, తర్వాత మన పట్టణ వన్టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రుల కష్టాన్ని అర్థం చేసుకొని బాగా చదవాలని, సెల్ఫోన్లకు, చెడు అలవాట్లకు గురి కావద్దని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు కళాశాల అధ్యాపకులు స్కూలు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# చొప్పదండి మండలంలో కరెంటు సక్రమంగా సరఫరా చేయాలి




**చొప్పదండి సెప్టెంబర్ 16( జనం సాక్షి):**చొప్పదండి మండలంలో ప్రభుత్వ అసమర్థతతో కరెంట్ సరఫరా అస్తవ్యస్తంగా మారిందని కరెంట్ కోతలకు స్థానిక శాసన సభ్యులు మేడిపల్లి సత్యం బాధ్యత వహించాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎంపిటిసి సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు.బీజేపీ చొప్పదండి రూరల్ శాఖ అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో చొప్పదండి లోని ఒక ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరెంటు కోతలు మండలంలోని అన్ని సబ్ స్టేషన్ల పరిధిలో నిత్యకృత్యంగా మారాయని రైతులు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకునే నాథుడు లేదని నియోజకవర్గ కేంద్రంలోని సబ్ స్టేషన్ లో సబ్ ఇంజనీర్ పోస్ట్ ఖాళీగా ఉందని ఆరుగురు లైన్మెన్ లకు గాను ముగ్గురు లైన్మెన్లు మాత్రమే ఉండడంతో చొప్పదండి సెక్షన్ పరిధిలో విద్యుత్తు సరఫరా అస్తవ్యస్తంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.సొంత పార్టీ అనుచరులకు పదవులు కట్టబెట్టడంలో ఉన్న శ్రద్ధ అత్యవసర సేవలు అయినటువంటి విద్యుత్ విభాగంలో లైన్మెన్ లో నియమించడంలో ఎమ్మెల్యేకు లేకపోవడం శోచనీయమని కృష్ణారెడ్డి ఆరోపించారు.మున్సిపాలిటీ పరిధిలో అనేక వాడల్లో లోవోల్టేజి సమస్య ఉందని మున్సిపల్ ఎన్నికలలో హైవోల్టేజ్ ఉపన్యాసాలు ఇచ్చిన అధికార పార్టీ నాయకులు ఇప్పుడు లోవోల్టేజి సమస్యను పరిష్కరించకపోవడం శోచనీయమని ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పని తీరు వలన కాళేశ్వరం నీళ్లు కాలువల్లో రాకపోవడంతో రైతులు నీటికి ఇబ్బంది పడుతున్నారని కనీసం బావులలో ఉన్న నీటితో పంటలు కాపాడుకుందాం అంటే కరెంటు కోతలతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, బ్రేక్ డౌన్ వస్తే బాగుచేసే సిబ్బంది లేరని, అనేకచోట్ల ట్రాన్స్ఫార్మర్ల కెపాసిటీ పెంచాలని పవర్ సమస్యలు పరిష్కరించకపోతే రాబోవు ఎన్నికల్లో రైతులు అధికార పార్టీ , పవర్ కట్ చేస్తారని ఫ్యూజులు తొలగిస్తారని తక్షణం విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు గుమ్లాపూర్ మాజీ ఎంపీటీసీ బత్తుల లక్ష్మీనారాయణ, భూపాలపట్నం మాజీ ఉపసర్పంచ్ బైరాగోని కిట్టు గౌడ్ , గుమ్లాపూర్ మాజీ ఉపసర్పంచ్ విలాసాగరం అంజయ్య, మండల ప్రధాన కార్యదర్శులు కొమ్ము రమేష్ ,ఎల్ల సురేష్, గన్ను నరసింహారెడ్డి, కాయిత సాయి కృష్ణ, ఐద మారుతి ,యువ మోర్చా మండల అధ్యక్షులు పెద్ది వీరేశం, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు మడిపల్లి రాజు, ముద్దం తదితరులు పాల్గొన్నారు.

# యువతకు అండగా నాగారం స్టేడియంలో మెరుగైన సౌకర్యాలు



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 16 జనం సాక్షి:**పోలీస్ కానిస్టేబుల్, ఆర్మీ తదితర ఉద్యోగాల కోసం సన్నద్ధమవుతున్న యువతీ, యువకులకు నాగారం స్టేడియంలో మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు జిల్లా యువజన, క్రీడల శాఖ చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా లాంగ్‌జంప్ సాధన చేస్తున్న అభ్యర్థుల సౌకర్యార్థం స్టేడియంలోని లాంగ్‌జంప్ పిట్‌లో కొత్తగా ఇసుక పోయించారు. ఉద్యోగ నియామకాల్లో నిర్వహించే శారీరక సామర్థ్య పరీక్షలకు సంబంధించి జిల్లాలోని పలువురు యువతీ, యువకులు ప్రతిరోజూ నాగారం స్టేడియంలో పరుగులు, లాంగ్‌జంప్ తదితర అంశాల్లో సాధన చేస్తున్నారు. లాంగ్‌జంప్ సాధన సమయంలో అభ్యర్థులకు ఇబ్బందులు కలగకుండా పిట్‌లో తగినంత ఇసుకను ఏర్పాటు చేశారు. జిల్లా యువజన, క్రీడల అధికారి డీవైఎస్‌ఓ బక్కూరి పవన్ ప్రత్యేక చొరవతో ఈ సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న అభ్యర్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావడంపై క్రీడల శాఖ దృష్టి సారించింది. ఈ సందర్భంగా డీవైఎస్‌ఓ బక్కూరి పవన్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగాల కోసం శ్రమిస్తున్న యువతీ, యువకులకు క్రీడా మైదానాల్లో అవసరమైన సౌకర్యాలు కల్పించడం తమ బాధ్యత అన్నారు. అభ్యర్థులు స్టేడియంలో అందుబాటులో ఉన్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని క్రమం తప్పకుండా సాధన చేయాలని సూచించారు. భవిష్యత్తులోనూ అవసరమైన సౌకర్యాలను దశలవారీగా మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# గడ్కోల్‌లో గుమ్మడి నర్సయ్య పోటు రంగారావుకు ఘన సన్మానం




**సిరికొండ సెప్టెంబర్ 16 (జనం సాక్షి):**సిరికొండ మండలం గడ్కోల్ గ్రామంలో రెండు రోజులుగా కొనసాగుతున్న సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతుల్లో పాల్గొనేందుకు వచ్చిన ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావులను గడ్కోల్ గ్రామ వికాస్ కమిటీ (వీడీసీ) ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. వీడీసీ ప్రతినిధులు శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గుమ్మడి నర్సయ్య మాట్లాడుతూ రైతాంగం నేడు తీవ్ర సమస్యలతో కొట్టుమిట్టాడుతోందని అన్నారు. ప్రభుత్వాలు, పాలకవర్గాలు రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగం అనేక సమస్యలతో సంక్షోభంలో కూరుకుపోయిందని పేర్కొన్నారు. రైతులకు ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు ప్రభుత్వాలు తగిన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. సిరికొండ మండలం, ముఖ్యంగా గడ్కోల్ గ్రామం ఉద్యమాలకు ముఖ్య కేంద్రంగా నిలవడమే కాకుండా వ్యవసాయ రంగంలోనూ చైతన్యపూరితమైన కృషికి కేంద్ర బిందువుగా నిలిచిందని గుమ్మడి నర్సయ్య పేర్కొన్నారు. గడ్కోల్ రైతాంగం రాష్ట్రవ్యాప్తంగా రైతాంగానికి స్ఫూర్తిదాయకంగా నిలిచిందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతాంగ సమస్యలపై చైతన్యం, సంఘటిత కృషి కొనసాగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యురాలు కె. రమ, అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐయూకేఎస్) కేంద్ర ప్రధాన కార్యదర్శి కే. రంగయ్య, రాష్ట్ర అధ్యక్షులు వి. ప్రభాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పాయం చిన్న చంద్రన్న, తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వి. కృష్ణ, ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. రామకృష్ణ, వీడీసీ చైర్మన్ కె. సంతోష్ రెడ్డి, కోశాధికారి ఎం. భూషణ్ రెడ్డి, సాయికుమార్, ధర్మన్న, కేపీ రెడ్డి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి పట్టణ అభివృద్ధికి రూ.200 కోట్ల నిధులు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 16( జనం సాక్షి)**కామారెడ్డి పట్టణ సమగ్ర అభివృద్ధికి రూ.200 కోట్ల నిధులు మంజూరు చేయించాలని కోరుతూ మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప శ్రీనివాస్ ఉమారాణి, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు బుధవారం ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్‌ను పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో కలిశారు. పట్టణంలో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి పనులు, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులపై వివరించి, రూ.200 కోట్ల నిధులు మంజూరు చేయించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ కామారెడ్డి పట్టణ అభివృద్ధికి అవసరమైన నిధులు సమకూర్చేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కామారెడ్డి నియోజకవర్గం అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పట్టణంలో పెరుగుతున్న జనాభా, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని మౌలిక వసతులను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రూ.200 కోట్ల ప్రతిపాదనను సీఎం దృష్టికి తీసుకెళ్తా మున్సిపల్ ప్రతినిధులు అందించిన రూ.200 కోట్ల నిధుల ప్రతిపాదనను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, కామారెడ్డి పట్టణానికి అవసరమైన అభివృద్ధి పనులను సమగ్రంగా వివరిస్తానని షబ్బీర్ అలీ తెలిపారు. రాజకీయాలకు అతీతంగా పట్టణ అభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలని సూచించారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం ప్రజాప్రతినిధులు, అధికారుల బాధ్యత అని పేర్కొన్నారు. పట్టణంలోని రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, పార్కులు, ప్రజా సౌకర్యాలను మెరుగుపరచడంతో పాటు భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా దీర్ఘకాలిక అభివృద్ధి ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. మున్సిపల్ ప్రజాప్రతినిధులు తమ పరిధిలోని సమస్యలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించి, అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు .కామారెడ్డి పట్టణ అభివృద్ధికి అవసరమైన ప్రతి అంశాన్ని పరిశీలించి ప్రభుత్వ స్థాయిలో పరిష్కరించేందుకు కృషి చేస్తానని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో పట్టణానికి అవసరమైన నిధులను సాధించేందుకు చర్యలు తీసుకుంటానని షబ్బీర్ అలీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప శ్రీనివాస్ ఉమారాణి, కౌన్సిలర్లు అంజద్, షేరు, అన్వర్, కళ్లెం సత్యం, చిట్టిబాబు, సాయిలు, మాజీద్, లడ్డు, గోనె శ్రీనివాస్, అలీ బిన్ అబ్దుల్లా, భూపతి, సిద్ధిక్, యూనిస్, వాజిద్, కాళ్ల గణేష్, మహేష్, తాటి ప్రసాద్, మోతిలాల్, రామ్మోహన్, జావేద్ తదితరులతో పాటు మున్సిపల్ కమిషనర్ పాల్గొన్నారు.

## ఉన్నత పాఠశాల ఆవరణలో ఆట పోటీలు



**పెద్ద కొడప్గల్ సెప్టెంబర్ 16 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం మండల స్థాయి ఆట పోటీలను నిర్వహించారు. పోటీలను విద్యాశాఖ మండల అధికారి ప్రవీణ్ కుమార్ ప్రారంభించారు. సుమారు 300 మంది విద్యార్థులు ఖో ఖో, వాలీబాల్ పోటీలకు హాజరు కాగా వారిలో 96 మంది జోనల్ లెవెల్ పోటీలకు ఎంపికైనట్లు ఎంఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు ధర్మేందర్, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## చేయూత పింఛన్ల దరఖాస్తులపై విచారణ



**పెద్ద కొడప్గల్ సెప్టెంబర్ 16 (జనంసాక్షి):** మండలంలోని చావుని తాండ గ్రామంలో చేయూత పింఛన్ల దరఖాస్తులపై బుధవారం అధికారులు విచారణ చేపట్టారు. వెరిఫికేషన్ ఆఫీసర్ (వ్యవసాయ శాఖ మండల అధికారి) కిషన్ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి పింఛన్ దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారి కిషన్ మాట్లాడుతూ.. పింఛన్ కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల ఇంటికి వెళ్లి పూర్తిస్థాయిలో పరిశీలించడం జరిగిందని తెలిపారు. అర్హత ఆధారంగా దరఖాస్తులను పరిశీలిస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్ వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విక్రమ్ సింగ్, గ్రామస్తులు ఉన్నారు.

## పందులపల్లి లో భూ సమగ్ర రీ సర్వే



**మంథని, సెప్టెంబర్ 16, ( జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న భూ సమగ్ర రీ సర్వే కార్యక్రమాన్ని మంథని మండలం పందులపల్లి లో బుధవారం ప్రారంభించారు. మంథని మండల సర్వేర్ రాజశేఖర్ చారి పందలపల్లి నాగారం శివారు హద్దులు చూపించారు. అనంతరం కన్నాల గ్రామపంచాయతీ పరిధిలోని పందులపల్లి శివారు చివరి మొత్తానికి హద్దులు నిర్వహించడం జరిగింది. రైతులు భూ సమగ్ర సర్వేకు సహకరించాలని రైతులను అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో కన్నాల గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్, నాగారం గ్రామ సర్పంచ్ బెల్లంకొండ శ్రీదేవి సత్యనారాయణ రెడ్డి, కన్నాల గ్రామ ఉప సర్పంచ్ దివ్య సంజీవరెడ్డి, కన్నాల గ్రామ జిపిఓ సతీష్ అధికారులు పాల్గొన్నారు.

## లోధా లోధి సామాజిక వర్గంపై బీసీ కమిషన్ విచారణ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 16: (జనం సాక్షి)**లోధా/లోధి సామాజిక వర్గానికి సంబంధించిన అంశాలపై తెలంగాణ బీసీ కమిషన్ పిట్లం మండలంలో విచారణ నిర్వహించింది. బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు బీసీ కమిషన్ ఛైర్మన్ జి. నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, తురుమలగిరి సురేందర్, డా. బాలలక్ష్మి రంగు పిట్లం మండలాన్ని సందర్శించారు. ఉదయం సుమారు 11 గంటలకు పిట్లం చేరుకున్న బీసీ కమిషన్ ప్రతినిధులు సాయి గార్డెన్స్‌లో విచారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సమస్యలు, అభ్యర్థనలను పరిశీలించి సంబంధిత అంశాలపై వివరాలను సేకరించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్, పీఏసీఎస్ చైర్మన్, పిట్లం సర్పంచ్, బాన్సువాడ ఆర్డీవో, పిట్లం తహసీల్దార్, పిట్లం ఎంపీఓ, బీసీ నాయకులు, డీబీసీడీఓ, బీసీ సంక్షేమ శాఖ అధికారులు, మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శలు



**మంథని, సెప్టెంబర్ 16, ( జనంసాక్షి)** : పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని అనారోగ్యంతో బాధపడుతున్నా దంతాలపల్లి గ్రామానికి చెందిన భీఆర్ఎస్ పార్టీ నాయకులు నల్లి సతీష్ ను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మంథని పట్టణంలో రామడుగు ప్రభాకర్ ఇటీవల మరణించగ వారి కుటుంబాన్ని పుట్ట మధు పరామర్శించారు. నగరంపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ చిందు యక్షగానం కళాకారుడు గడ్డం లక్ష్మయ్యను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కళాకారులు తమ జీవితాలను కళకు అంకితం చేసి మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందిస్తున్నారని అన్నారు. గడ్డం లక్ష్మయ్య త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు

## రైతు సదస్సును విజయవంతం చేయండి



మంథని, సెప్టెంబర్ 16, (జనంసాక్షి) : తెలంగాణ రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలు, సాగు సంక్షోభం, కౌలు రైతుల ఇబ్బందులపై చర్చించేందుకు తెలంగాణ రైతు సమస్య సాధన సమితి ఆధ్వర్యంలో ఈ నెల 18న పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఎం బి గార్డెన్లో రైతు సదస్సు నిర్వహించనున్నట్లు సమితి అధ్యక్షుడు ముడిమడుగుల మల్లారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే ఈ సదస్సులో భూమి, సహజ వనరుల అభివృద్ధి, రైతుల జీవన హక్కులు తదితర అంశాలపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు. సదస్సుకు ప్రొఫెసర్ కోదండరాం, జస్టిస్ చంద్రకుమార్, ప్రొఫెసర్ లక్ష్మణ్, ప్రొఫెసర్ కాంచం, రైతు స్వరాజ్య వేదిక రాష్ట్ర నాయకురాలు కనకాంబరి తదితరులు హాజరుకానున్నట్లు తెలిపారు. ప్రజా, రైతు సంఘాల నాయకులు, మేధావులు, కవులు, కళాకారులు, విద్యార్థులు, యువత పాల్గొననున్నారని చెప్పారు. రాష్ట్రంలోని రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రజా సంఘాల నాయకులు అధిక సంఖ్యలో హాజరై సదస్సును విజయవంతం చేయాలని ముడిమడుగుల మల్లన్న కోరారు. సదస్సు నిర్వాహకులుగా కొండల్ కుమార్, టి.ఎస్. బయ్యన్న స్వామి వ్యవహరిస్తున్నట్లు తెలిపారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితోనే అసలైన సామాజిక తెలంగాణ సాధ్యం



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 16 జనం సాక్షి:** భూమి కోసం,భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం మరో ప్రజా పోరాటం అవసరమని, ఆనాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఫలాలనే నేటి సమాజం అనుభవిస్తోందని, భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి మరియు ఆత్మగౌరవ రాజ్యాధికారం కోసం మరో ప్రజా పోరాటం చేయాల్సిన తక్షణ అవసరం ఉందని ఎం సి పి ఐ (యు) నిజామాబాద్ జిల్లా కార్యదర్శి కర్రోళ్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు ఏఐఎఫ్‌డీఎస్ జాతీయ కన్వీనర్ మైత్రి రాజశేఖర్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమం ప్రారంభంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరులు మద్ది కాయల ఓంకార్, భీమ్‌రెడ్డి నరసింహారెడ్డి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కర్రోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, భీమ్‌రెడ్డి నరసింహారెడ్డి, మద్ది కాయల ఓంకార్, మద్ది కాయల లక్ష్మక్క తదితరులు ఆనాటి పోరాటంలో కేవలం భూమి, భుక్తి విముక్తి కోసమే కాకుండా, లేవీ గల్లాకు వ్యతిరేకంగా పోరాడారని గుర్తుచేశారు. ముఖ్యంగా మహిళలపై జరుగుతున్న లైంగిక దాడులకు వ్యతిరేకంగా, హక్కుపత్రాలు, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం సాగిన ఆ మహోద్యమంలో 4,000 మంది అమరులయ్యారని వివరించారు. 3,000 గ్రామాల్లో గ్రామ స్వరాజ్యాలు ఏర్పాటయ్యాయని, 10 లక్షల ఎకరాల భూమి పేదలకు పంచడం ద్వారా ప్రజల్లో ఆర్థిక, సామాజిక, రాజకీయ చైతన్యం వచ్చిందని తెలిపారు. నేడు మనం అనుభవిస్తున్న భాషా, సాంస్కృతిక, ఆర్థిక, సామాజిక, రాజకీయ ప్రయోజనాలన్నీ ఆ పోరాట ఫలాలక్షేనని ఆయన స్పష్టం చేశారు. నీళ్లు, నిధులు, నియామకాలతో కూడిన సామాజిక తెలంగాణ పేరుతో అధికారంలోకి వచ్చిన పార్టీలు పేద ప్రజలకు చేసింది ఏమీ లేదని ఆయన విమర్శించారు. మరోవైపు బీజేపీ సంస్థలు తెలంగాణ రైతాంగ పోరాట చరిత్రను వక్రీకరించి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నాయని ఆయన మండిపడ్డారు. తెలంగాణ రైతాంగ పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తూ, బూర్జువా భూస్వామ్య పాలక వర్గాలకు వ్యతిరేకంగా ప్రత్యామ్నాయ రాజకీయ వేదికను ఏర్పాటు చేయడానికి కమ్యూనిస్టు శ్రేణులు ఐక్యంగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గోంగల్ల స్వామి, ఎల్. చిన్న నరసయ్య, కారంపూడి ప్రవీణ్, భవన నిర్మాణ కార్మికుల సంఘం నాయకులు గొడపురం రవితేజ, గొట్టం నాగరాజు, రాచూరి దత్తు, మహిళా నాయకురాలు గుర్రం రమాదేవి, బత్తుల కొమురమ్మ, దండు స్వప్న, సాకలి యాదమ్మ, గుర్రం రమ్య తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు



**గంభీరావుపేట, సెప్టెంబర్ 16జనం సాక్షి** ;ఇల్లు లేని నిరుపేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన ముత్యాల ప్రత్యూష--రాజిరెడ్డి కుటుంబానికి ఇల్లు మంజూరైంది. ఈ సందర్భంగా బుధవారం ఇంటి నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందిరమ్మ కమిటీ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు యుండి హమీద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రెండో వార్డు సభ్యుడు ప్రశాంత్ ముఖ్య అతిథిగా హాజరై భూమిపూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోంద న్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ముత్యాల ప్రత్యూష--రాజిరెడ్డి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం సంతోషకరమని, ఇంటి నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసుకుని సొంతింటిలో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు వేశాల వెంకటి, లక్కం నాంపల్లి, శనిగరపు శంకర్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు

## సర్పంచ్ ఫోన్ చేస్తే ఎల్‌సీ ఇవ్వరా సామాన్యుడి పరిస్థితి ఏంటి



సదాశివనగర్ సెప్టెంబర్ 16 (జనంసాక్షి):సర్పంచ్ ఫోన్ చేస్తే విద్యుత్ శాఖ అధికారులు ఎల్‌సీ (లైన్ క్లియర్) ఇవ్వరా..? సామాన్య ప్రజలు ఫిర్యాదు చేస్తే పట్టించుకునేది లేదా..? అంటూ యాచారం సర్పంచ్ మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు గణేష్ నాయక్ మండల సర్వసభ్య సమావేశంలో విద్యుత్ శాఖ ఏఈని నిలదీశారు. విద్యుత్ సమస్యల పరిష్కారంలో సామాన్యులకు, ప్రజాప్రతినిధులకు వేర్వేరు విధానాలు ఎందుకని ప్రశ్నించారు .సదాశివనగర్ మండల సర్వసభ్య సమావేశాన్ని బుధవారం ప్రత్యేక అధికారి అశోక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై సభ్యులు అధికారులను ప్రశ్నించారు. ముఖ్యంగా విద్యుత్ సరఫరా, అంతరాయాలు, ఎల్‌సీల విషయంలో ఎదురవుతున్న ఇబ్బందులను సభ దృష్టికి తీసుకువచ్చారు. విద్యుత్ సమస్యలపై ప్రజలు ఎన్నిసార్లు అధికారులను సంప్రదించినా కింది స్థాయి సిబ్బంది నిర్లక్ష్యంపై వెంటనే స్పందన లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలకు సేవ చేయాల్సిన అధికారులు ఫోన్ చేసిన వారి సమస్యలకే ప్రాధాన్యం ఇస్తే సామాన్యుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. గ్రామాల్లో విద్యుత్ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సర్వసభ్య సమావేశంలో ప్రజలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించడంలో అధికారుల జాప్యంపై పలువురు సభ్యులు ప్రశ్నలు సంధించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో సంతోష్ కుమార్, తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీ ఓ సురేందర్ రెడ్డి, సి డి సి చైర్మన్ ఈర్షదుద్దీన్, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# పర్యావరణ అవగాహన కార్యక్రమాలతో ప్రపంచ ఓజోన్ దినోత్సవ వేడుకలు



**కరీంనగర్, క్రైమ్ సెప్టెంబర్ 16 ( జనంసాక్షి )** :కరీంనగర్ లయన్స్ క్లబ్ మరియు చొప్పదండి లయన్స్ క్లబ్ వారి సంయుక్త 'ట్విన్నింగ్ యాక్టివిటీ' (జంట క్లబ్ కార్యక్రమం)లో భాగంగా, చొప్పదండిలోని ఇప్పనపల్లి హరికిషన్ జడ్పీ ఉన్నత పాఠశాల (బాలుర)లో ప్రపంచ ఓజోన్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పర్యావరణ అవగాహన మరియు సేవా కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాయడం శివకాంత్ పటేల్ , కోల అన్నారెడ్డి, బట్టు వినోద్ పటేల్, మెతుకు కె. చైతన్య, ఐత సూరజ్ కుమార్, మోరా బద్రేశం, వల్లాల కృష్ణ హరి, కొల్లూరి ఆనందం, లంబు సుధాకర్ రెడ్డి, వల్లాల జగన్, దూస రాము, సిరిపురం రాజు మరియు ఇప్పనపల్లి సాంబయ్య మాజీ జెడ్పీటీసీపాల్గొన్నారు.విద్యార్థుల కోసం ఓజోన్ పొరను రక్షించడం మన బాధ్యత అనే అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహించారు. విజేతలకు ట్రోఫీలు, ప్రశంసాపత్రాలను అందజేసి, పర్యావరణ పరిరక్షణపై మరింత అవగాహన కల్పించేలా వారిని ప్రోత్సహించారు.వేడుకల్లో భాగంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు.విద్యార్థులు మరియు స్వచ్ఛంద కార్యకర్తలు ఉత్సాహంగా మొక్కలు నాటడంలో పాల్గొన్నారు; అలాగే ఆ మొక్కలను సంరక్షించి, వాటిని కాపాడాలని వారికి సూచించారు.ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించే ఉద్దేశంతో, లిలి"ప్లాస్టిక్ సంచులను తగ్గించడం మన బాధ్యత"లిలి అనే సందేశంతో విద్యార్థులకు మరియు పాఠశాల సిబ్బందికి లిలివస్త్రపు సంచులను పంపిణీలిలి చేశారు. సేవా కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు బిస్కెట్లను కూడా పంపిణీ చేశారు.వ్యాసరచన పోటీ మరియు పర్యావరణ అవగాహన కార్యక్రమాల నిర్వహణలో సహకరించినందుకు గాను, ఇప్పనపల్లి హరికిషన్ జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందాన్నిసన్మానించారు. ఓజోన్ పొరను రక్షించడం, ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించడం, పచ్చదనాన్ని పెంపొందించడం, విద్యార్థులను బాధ్యతాయుతమైన పర్యావరణ పౌరులుగా తీర్చిదిద్దడం యొక్క ప్రాముఖ్యతను నిర్వాహకులు వివరించారు.పర్యావరణహిత పద్ధతులను పాటించాలని, స్వచ్ఛమైన మరియు ఆరోగ్యకరమైన పర్యావరణం కోసం కలిసి కృషి చేయాలని విద్యార్థులకు మరియు ప్రజలకు పిలుపునివ్వడంతో కార్యక్రమం ముగిసింది.ఓజోన్ పొరను రక్షించండి -- మన భవిష్యత్తును కాపాడుకోండి.

# కల్పిత నాయకుడు అని పుస్తకావిష్కరణ రద్దు చేయాలని దళిత సంఘాలు ఆందోళన



**గంగాధర సెప్టెంబర్ 16 (జనంసాక్షి):**హమారా ప్రసాద్ రచించిన కల్పిత నాయకుడు పుస్తకావిష్కరణ రద్దు చేసి అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలను చేసిన హమారా ప్రసాద్ పై కటిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఆందోళన చేశారు.అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు గంగాధర ప్రవీణ్ ఆధ్వర్యంలో బుధవారం మధురానగర్ ఎక్స్ రోడ్డు చౌరస్తాలోనీ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు .అనంతరం వారు మాట్లాడుతూ హమారా ప్రసాద్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఎందుకు పనికిరాని హమారా ప్రసాద్ అనే కుక్క అంబేద్కర్ ను విమర్శిస్తే ఊరుకోమని త్వరలోనే తగిన బుద్ధి చెపుతామని హెచ్చరించారు.అంబేద్కర్ గారిపై అసత్య వాక్యాలు ప్రచారం చేస్తూ పబ్బం గడుపుకుంటున్న హమారా ప్రసాద్ అనే కుక్కను క్షమించేది లేదని అన్నారు హమారా ప్రసాద్ రచించిన ఆ పుస్తకాన్ని విడుదల చేసినట్లయితే హమారా ప్రసాద్ కు దేహశుద్ధి తప్పదని అతనికి ఆర్థికంగా సపోర్ట్ సపోర్ట్ చేస్తున్న మనువాద రాజకీయ పార్టీలకు మరియు వెనుక ఉండి ప్రోత్సహిస్తున్నటువంటి రాజకీయ పార్టీలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి పైన ఇటువంటి పుస్తకాలు రాయడానికి ప్రేరేపించినట్లయితే దళిత జాతి పక్షాన మీకు భవిష్యత్తు రాజకీయ సమాధి తప్పదని హెచ్చరించారు ఇప్పటికైనా హమారా ప్రసాద్ అనే కుక్క మేల్కొని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి క్షమాపణ చెప్పి ముక్కు నేలకు రాసి క్షమాపణ అడగకుంటే వదిలిపెట్టబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గునుకొండ బాబు, సర్పంచులు కొలిలేపాక కవిత మల్లేష్, మాజీ సర్పంచ్ లింగాల దుర్గయ్య, వడ్లూరి ఆదిమల్లు, సముద్రాల అజయ్,మీర్జా కొండయ్య, మాజీ ఎంపిటిసిలు,గంగాధర దళిత నాయకులు దోమకొండ మల్లన్న, తాళ్ళ స్వామి, తాళ్ల నరేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు రాజయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గంగాసాగర్, శనిగరపు నరేష్,గంగాధర నాగేష్, అఖిల్, బొడ్డు నాంపల్లి,తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత సమాజానికి ప్రతీ ఒక్కరూ పాటుపడాలి



ఎడపల్లి, సెప్టెంబర్ 16 ( జనంసాక్షి ) : ప్లాస్టిక్ రహిత సమాజానికి ప్రతీ ఒక్కరూ పాటుపడాలని అయితే ఎడపల్లి మండల కేంద్రంకు చెందిన ఏనుగు లక్ష్మణ్ గంగామణి దంపతులు అంబేద్కర్ గణేష్ మండలికి వంద స్టీల్ ప్లేట్లను వంద గ్లాసులు అందించడం అభినందనీయమని తెలంగాణ లోకల్ ఫోర్స్ వ్యవస్థాపక అధ్యక్షులు డల్లా సురేష్ మహాజన్ స్పష్టం చేశారు. బుధవారం ఎడపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ గణేష్ మండలి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డల్లా సురేష్ మహాజన్ మాట్లాడుతూ, వినాయక మండపాల వద్ద ప్లాస్టిక్ వ్యర్థాలు అధికం కావడంతో తీవ్ర కాలుష్యం ఏర్పడుతుందని అందువల్ల ప్రభుత్వం ప్లాస్టిక్ రహిత వస్తువులను వాడుతూ సమాజానికి మంచి హితవు పలకలన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల అనేక రోగాలకు కారణమవుతుందని అందువల్ల ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ రహిత సమాజానికి తమ వంతు సహాయం అందించాలని డల్లా సురేష్ మహాజన్ పిలుపునిచ్చారు. అనంతరం మచ్కూరి మీనా కిరణ్ దంపతులు అంబేడ్కర్ గణేశ్ మండలి వద్ద అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎడపల్లి గ్రామ ఉప సర్పంచ్ మచ్కూర్ గంగాధర్, టిఎల్ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు డల్లా సురేశ్ మహాజన్, ఎవైఎస్ అధ్యక్షుడు మోహన్, ఉపాధ్యక్షులు నాగరాజు, కోశాధికారి మేతరి శ్రీకాంత్, గణేశ్ మండలి అధ్యక్షులు అలికె అవినాష్, ఎం సురేష్, జోగ్గరి మోహన్, యూత్ సభ్యులు కుమార్, నాని, ఆకాశ్, గోవర్ధన్, అజయ్, ఛిశీటూ, శషి,సాయి, పులి గంగాధర్, విష్ణు, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# బెంగుళూరు సంస్థలో ఉద్యోగాలకు ఎంపికైన ఆల్ఫోర్స్ విద్యార్థినులు




**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 16 (జనంసాక్షి):** ప్రతిష్ఠాత్మకమైన లెర్న్ ఫ్లూ ఎడ్యుటెక్ సొల్యూషన్స్, బెంగళూరు సంస్థ నిర్వహించిన క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో ఆల్ఫోర్స్ ఉమెన్స్ డిగ్రీ , పీజీ కళాశాలకు చెందిన ఆరుగురు విద్యార్థినులు అకాడమిక్ రిలేషన్షిప్ ఎగ్జిక్యూటివ్స్ గా ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ విద్యా సంవత్సరంలో కళాశాలలో నిర్వహించిన మొదటి ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లోనే ఆరుగురు విద్యార్థినులు ఉద్యోగాలు సాధించడం పట్ల కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ వి. రవీందర్ రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థినులకు కేవలం విద్యాబోధనకే పరిమితం కాకుండా పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్, వృత్తి నైపుణ్యాలు, ఉద్యోగావకాశాలకు అవసరమైన శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. ఆల్ఫోర్స్‌లో విద్యార్థినుల కెరీర్ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థిని ఒక మంచి ఉద్యోగాన్ని పొందడంతో పాటు భవిష్యత్తులో మంచి కెరీర్‌ను నిర్మించుకునేలా ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాలలో అవకాశాలు కల్పిస్తున్నామని, పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన శిక్షణతో పాటు ప్రముఖ సంస్థలలో ప్లేస్‌మెంట్ అవకాశాలను నిరంతరం అందిస్తున్నామని కళాశాల చైర్మన్ వి. రవీందర్ రెడ్డి తెలిపారు. ఎంపికైన విద్యార్థినులను కళాశాల చైర్మన్ వి.రవీందర్ రెడ్డి అభినందించి, విద్యార్థినులకు మెరుగైన ప్లేస్‌మెంట్ అవకాశాలు కల్పించేందుకు కళాశాల నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.

## ఎస్.ఎస్ అన్వర్‌కు పాస్టర్స్ అసోసియేషన్ సత్కారం



**కమాన్‌పూర్, సెప్టెంబర్ 16,(జనంసాక్షి ):** పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మరోసారి నియమితులైన ఎస్.ఎస్. అన్వర్‌ను బుధవారం మంథని డివిజన్ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు అన్వర్‌కు శాలువా కప్పి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు కాంపెల్లి దాస్, ఉపాధ్యక్షుడు కలువల శామ్యూల్, కార్యదర్శి ఎల్. జాన్‌పాల్, సంయుక్త కార్యదర్శి సుందిళ్ల అబ్రహాం (లక్ష్మీనారాయణ), కోశాధికారి బడికెల సాత్విక్, కార్యవర్గ సభ్యులు దూడె మహేష్, ఎలీషా, కమిటీ సభ్యుడు అర్నకొండ వినయ్ కుమార్ పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 17 మోదీ జన్మదినం సందర్భంగా నెలరోజుల పాటు సేవా కార్యక్రమాలు

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 16 జనం సాక్షి:** సెప్టెంబర్ 17వ తేదీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం ఉన్నందున ఆయన జన్మదినం పురస్కరించుకొని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు నెల రోజులపాటు వివిధ సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు అరవింద్ ధర్మపురి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 30 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం పురస్కరించుకొని నేడు సాయంత్రం దేశంలోని ప్రతి ఒక్క ఇంటిలో సాయంకాలం దీపాలు వెలిగించి ఆయన ఆయురారోగ్యాలతో ప్రశాంతంగా జీవించే విధంగా భగవంతుడు ఆయనకు వరం ప్రసాదించాలని కోరుకోవాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులచారి, స్రవంతి రెడ్డి, నాగోల నారాయణ,పోతనకారు లక్ష్మీనారాయణ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై దుర్భాషలాడిన మాజీ ఎంపీపీ పై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు




**మల్లాపూర్, సెప్టెంబర్ 16 (జనంసాక్షి)**అటవీ ప్రాంతంలో అక్రమంగా టేకు కలపను నరికివేస్తున్నారంటూ రత్నాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ నల్ల రాజన్నపై ఓబులాపూర్, ఓబులాపూర్ ఎస్టీ తండా రెండు గ్రామాల గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పత్రికల్లో వార్తలు ప్రచురించినందుకు జర్నలిస్టులపై కక్షసాధింపు చర్యలు మొదలయ్యాయి. ఈ నిజాన్ని వెలుగులోకి తెచ్చిన మల్లాపూర్ మండల రిపోర్టర్ రుద్ర రాంప్రసాద్, తోటి పాత్రికేయుడు మోర సతీష్‌లకు మాజీ ఎంపీపీ నల్ల రాజన్న ఫోన్ చేసి అత్యంత అసభ్య పదజాలంతో బూతులు తిడుతూ, “మీ సంగతి చూస్తా” అంటూ బహిరంగంగా ప్రాణ బెదిరింపులకు గురిచేశారు. అధికార పార్టీ రాజకీయ బలంతో మీడియా గొంతు నొక్కేందుకు ప్రయత్నిస్తున్న నల్ల రాజన్నపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయాలని, విలేకరులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తూ బుధవారం జర్నలిస్టులందరూ కలిసి మల్లాపూర్ సబ్-ఇన్‌స్పెక్టర్ అనిల్ కు ఆడియో రికార్డింగ్ సాక్ష్యాలతో సహా అధికారికంగా ఫిర్యాదు చేశారు. ఈ అంశంపై జిల్లా, రాష్ట్రస్థాయి జర్నలిస్టుల సహకారంతో ఉన్నత స్థాయి అధికారులు ప్రజాప్రతనిధులను కలిసి ఫిర్యాదు అందజేస్తామని పేర్కొన్నారు

## ప్రపంచ ఓజోన్ దినోత్సవం ఘనంగా నిర్వహణ



**గోదావరిఖని, జనంసాక్షి** :ప్రపంచ ఓజోన్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, గోదావరిఖని లో ని సైన్స్ విభాగం ఆధ్వర్యంలో ఈ రోజు అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జై కిషన్ ఓజా మాట్లాడుతూ, భూమిని సూర్యుని నుండి వచ్చే హానికరమైన అతినీలలోహిత (యువి) కిరణాల నుంచి ఓజోన్ పొర రక్షిస్తుందని వివరించారు. ఓజోన్ పొర క్షీణించడం వల్ల మానవ ఆరోగ్యం, పర్యావరణం మరియు జీవ వైవిధ్యంపై ప్రతికూల ప్రభావాలు కలిగే అవకాశం ఉందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో శ్రీదేవి,సుమలత మడంస్, విద్యార్థిని, విద్యార్థులు ఈ అవగాహన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. లైఫ్ సైన్స్ స్టూడెంట్స్ ప్రతిభ, అక్షయ, సాయి శ్రీజ, నాదీనా, హర్ష అండ్ రోహిత్ ఈ కార్యక్రమం గురించి చక్కగా మాట్లాడారు.

## చివరి ఇంటి వరకు పైపులైన్ ద్వారా మంచినీటి సరఫరా

**గోదావరిఖని, జనంసాక్షి** :ప్రతి వీధిలోని చివరి ఇంటి వరకు పైప్ లైన్ ద్వారా రక్షిత మంచి నీటి సరఫరా అందించడమే లక్ష్యంగా ఎం ఎల్ ఎ పని చేస్తున్నారని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. యు ఐ డి ఎఫ్ ప్రాజెక్ట్ లో భాగంగా 2 వ డివిజన్ లో చేపట్టిన నీటి సరఫరా పైప్ లైన్ నిర్మాణ పనులను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికీ మంచినీళ్ళశీ దించడానికి యు ఐ డి ఎఫ్ పథకం ద్వారా రూ 88.00 కోట్ల నిధులతో నగరంలో కొత్తగా 8 ఉపరి తల జలాశయాలతో పాటు నీటి సరఫరా పైప్ లైన్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయని అన్నారు. వీటిని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి నల్లా కనెక్షన్లు ఇచ్చి ప్రజలందరికీ రక్షిత మంచి నీరు అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు. రెండవ డివిజన్ లో రోడ్లు , కాలువలు , వీధి దీపాల ఏర్పాటు పనులు కూడా ప్రారంభమయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ వెంగళ బాపు , కార్పొరేటర్ బాలసాని తిరుపతి , నాయకులు భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అస్మిత రగ్బీ పోటీలకు 12 జట్లు జిల్లాస్థాయి టోర్నమెంట్‌కు ఘనంగా శ్రీకారం



**గంభీరావుపేట, సెప్టెంబర్ 16 జనం సాక్షి;**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టు పీజీ విద్యాలయంలో అస్మిత రగ్బీ జిల్లాస్థాయి టోర్నమెంట్‌ను బుధవారం ఘనంగా ప్రారంభించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా రగ్బీ చైర్మన్ హనుమంతు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా రగ్బీ చైర్మన్ శివకుమార్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. గంభీరావుపేట, ఎల్లారెడ్డిపేట, ముస్తాబాద్ మండలాలకు చెందిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినులు మొత్తం 12 జట్లుగా పోటీల్లో పాల్గొన్నారు. గంభీరావుపేట జడ్పీహెచ్ఎస్, కొత్తపల్లి, మల్లారెడ్డిపేట, లింగన్నపేట, ముచ్చర్ల పాఠశాలలతో పాటు నర్మల గురుకులం, మోడల్ స్కూల్, ఎల్లారెడ్డిపేట కేజీవీపీ, ఏకలవ్య పాఠశాల, ముస్తాబాద్ కేజీవీపీ, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థినులకు రగ్బీ క్రీడను పరిచయం చేసి, వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడమే లక్ష్యమన్నారు. జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో రాణించే అవకాశం రగ్బీ ద్వారా లభిస్తుందని తెలిపారు. విద్యతో పాటు క్రీడల్లోనూ నైపుణ్యం సాధించడం ద్వారా మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం పెంపొందుతుందని పేర్కొన్నారు .కార్యక్రమంలో గంభీరావుపేట సర్పంచ్ మల్లుగారి పద్మ, నర్సాగౌడ్, రగ్బీ చైర్మన్లు హనుమంతు, శివకుమార్, అజయ్, కోచ్ విక్రమ్, జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు హెచ్.పద్మ, వ్యాయామ ఉపాధ్యాయులు, కోచ్‌లు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి



**గంభీరావుపేట, సెప్టెంబర్ 16, జనం సాక్షి:** ఉచిత బస్సు పథకం కారణంగా ఉపాధి కోల్పోయి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆటో కార్మికులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని మాల మహానాడు రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షుడు బండ రమేష్ డిమాండ్ చేశారు. బుధవారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఆటో కార్మికుల సమస్యలపై నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉచిత బస్సు పథకం అమలుతో ఆటో కార్మికుల జీవనోపాధి తీవ్రంగా దెబ్బతిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటోలు నడవకపోవడంతో కార్మికులు కుటుంబాలను పోషించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కొత్తపల్లి గ్రామానికి చెందిన ఆటో కార్మికుడు గోపాల్ అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్న సమయంలో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు తరలించి వైద్యం అందించామని, హార్ట్ ఆపరేషన్ అనంతరం పెరిగిన అప్పులు, ఆటో నడపలేని పరిస్థితితో ఆయన తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గోపాల్‌ను ప్రభుత్వం ప్రత్యేకంగా ఆదుకోవాలని కోరారు. ఆటో కార్మికులకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని, ప్రతి కార్మికుడికి నెలకు రూ.15 వేల జీవన భృతి అందించాలని, ఎలక్ట్రిక్ ఆటోలు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సహాయం చేయాలని డిమాండ్ చేశారు. ఆటో కార్మికుల కుటుంబాల్లోని పిల్లల విద్య బాధ్యతను ప్రభుత్వమే తీసుకోవాలని కోరారు. పెట్రోల్, డీజిల్ ధరల భారంతో పాటు ఆదాయం తగ్గిపోవడంతో ఆటో కార్మికులు అప్పుల పాలవుతున్నారని, వారి కుటుంబాలకు సామాజిక భద్రత కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని బండ రమేష్ కోరారు.

## మిల్లింగ్ ప్రారంభించకుంటే రైతులతో కలిసి రైస్ మిల్లుల వద్ద ఆందోళన చేస్తాం
## పేద ప్రజల పొట్టను కొట్టే ప్రయత్నం మానుకోవాలి
### ఎడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పులి శ్రీనివాస్ రావ్



**ఎడపల్లి, సెప్టెంబర్ 16 ( జనంసాక్షి )** : ధాన్య బండాగారంగా పేరుగాంచిన నిజామాబాద్ జిల్లాలో రైస్ మిల్లర్లు రెండు రోజుల్లో మిల్లింగ్ ప్రారంభించి ప్రభుత్వానికి బియ్యంను సరఫరా చేయకుంటే రైతులతో కలిసి రైస్ మిల్లుల వద్ద ఆందోళన చేస్తామని ఎడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులి శ్రీనివాస్ రావ్ హెచ్చరించారు. బుధవారం ఎడపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం పేద కుటుంబాలకు అతి తక్కువ ధరకు సన్న బియ్యం అందిస్తూ వారిని ఆదరిస్తున్న సంగతి ప్రతి ఒక్కరికి తెలిసిందేనన్నారు. అయితే ప్రభుత్వం దాన్యమును రైస్ మిల్లర్లకు అందించి మిల్లింగ్ కోసం వారికి మంచి మద్దతు ధరను అందించినప్పటికీ కొంతమంది మిల్లు యజమానులు ప్రభుత్వానికి కోట్లాది రూపాయల్లో బకాయిలు చెల్లించకుండా ఎగ్గొట్టడం ఎంతవరకు సమంజసంమని ఆయన ప్రశ్నించారు. కొంతమంది రైస్ మిల్లర్ల వల్ల నిజాయితీగా ఉన్న రైస్ మిల్లర్లు సైతం అదే కోవకు వస్తూ వారు సైతం అపవాదులను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఎంతోమంది రైస్ మిల్లర్లు ప్రభుత్వానికి బియ్యం అందించకుండా కోట్లాది రూపాయలు తమ సొంతానికి వాడుకోవడంతో పాటు తిరిగి ప్రభుత్వాన్ని బద్నాం చేయడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లో రైస్ మిల్లర్ల యజమానులు తమ రైస్ మిల్లులో రెండు రోజులలో మిల్లింగ్ ప్రారంభించకుంటే రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన బాట చేపట్టాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వం అందించే అన్ని సదుపాయాలను తీసుకొని నేడు రైస్ మిల్లర్లు తమ స్వార్థం కోసం బంద్ పాటిస్తూ ప్రభుత్వాన్ని బద్నాం చేసే దిశగా అడుగులు వేస్తే మాత్రం సహించేది లేదని ఆయన అన్నారు. రైస్ మిల్లర్ల యజమానులు వెంటనే బంద్ ను విరమించి మిల్లింగ్ ప్రారంభించాలని లేకుంటే జరగబోయే పరిణామాలకు బాధ్యులు కావాల్సి వస్తుందని మండల పార్టీ అధ్యక్షులు పులి శ్రీనివాస్ రావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ కృష్ణారావు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు ఈరంటి లింగం, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రత్నాకర్ కాంగ్రెస్ నాయకులు పురం శేఖర్, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# వెంకటేశ్వర స్వామి దేవాలయం నిర్మాణం చేపట్టాలి



**చొప్పదండి ,సెప్టెంబర్ 16( జనం సాక్షి ):** చొప్పదండి పట్టణంలోని తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపం ఆవరణలో కళ్యాణమండపం విస్తరించడంతోపాటు తిరుపతి దేవస్థాన కమిటీ ద్వారా వెంకటేశ్వర స్వామి దేవాలయం నిర్మించాలని వెంకటేశ్వర దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులు మాజీ జెడ్పిటిసి సభ్యుడు ఇప్పెనపల్లి సాంబయ్య కోరారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్మాణం చేసిన కళ్యాణ మండపంలో బుధవారం వారు సందర్శించి మాట్లాడారు. చొప్పదండి మేజర్ గ్రామపంచాయతీగా ఉన్న సమయంలో గ్రామపంచాయతీ స్థలం ఎకరం భూమితో పాటు కళ్యాణ మండపం నిర్మాణం కొరకు లక్ష రూపాయలను ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. ఆ సమయంలో నిర్మాణం చేసిన కళ్యాణ మండపం ప్రజలకు ఉపయోగపడే విధంగా విస్తరించలేదని, 20 కోట్ల రూపాయల పైబడి ఉన్న స్థలాన్ని కళ్యాణ మండపం నిర్మాణం కొరకు ఇవ్వడంతో కళ్యాణ మండపము నిరుపయోగంగా ఉండడంతో కళ్యాణ మండపం శిథిలావస్థకు చేరుతుందని పేర్కొన్నారు. చొప్పదండి పట్టణ ప్రజల సౌకర్యార్థం తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణ మండపం ఆవరణలో కళ్యాణ మండపాన్ని విస్తరించడంతోపాటు వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని నిర్మించాలని లేదా పట్టణ ప్రజల ఆధ్వర్యంలో దేవాలయ నిర్మాణం చేసుకునేందుకు అనుమతులు ఇప్పించాలని కోరారు. ఆయన వెంట మాజీ ఎంపిటిసి ఎలిగేటి తిరుపతి, పట్టణ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు అనుమండ్ల సత్యం, నాయకులు సిరిపురం లింగమూర్తి, గుండ నరసయ్య, వెంకటేశంతదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల కోసం సీఐటీయూ సామూహిక నిరాహార దీక్ష




**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 16, ( జనం సాక్షి)**కార్మికుల సమస్యలను పరిష్కరించడంతో పాటు ఆందోళనలకు అనుమతించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ ఎదుట సామూహిక నిరాహార దీక్ష చేపట్టారు. జిల్లా కార్యదర్శి గీట్ల ముకుందరెడ్డి దీక్షలను ప్రారంభించి మాట్లాడారు.కార్మికులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆయన ఆరోపించారు. సమస్యల పరిష్కారం కోసం కార్మిక సంఘాలు ఆందోళనలు చేపడుతుంటే హైదరాబాద్‌తో పాటు జిల్లాల్లో ముందస్తు అరెస్టులు, నిర్బంధాలు కొనసాగుతున్నాయని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ధర్నాలు, నిరసనలు చేపట్టే హక్కును నిరాకరించడం సరికాదన్నారు.ఆశా వర్కర్లకు రూ.18 వేల స్థిర వేతనం, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, గ్రామపంచాయతీ, మున్సిపల్, ఆర్టీసీ, విద్యుత్, ప్రైవేట్ రవాణా, బిల్డింగ్, హమాలీ కార్మికుల కోసం సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా ఉద్యమాలను అణచివేయాలని చూస్తే గత ప్రభుత్వానికి ఎదురైన పరిస్థితే వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.దీక్షలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు యు. శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఎడ్ల రమేష్, నలువాల స్వామి, సహాయ కార్యదర్శులు కొప్పుల శంకర్, మడిపెల్లి మహేందర్, కోశాధికారి జి. రాజేశం, నాయకులు చెలికాని శ్రీనివాస్, పిల్లి రవి యాదవ్, చికోట శ్యామ్‌సుందర్, ఆరిఫ్, రాజయ్య, వట్టి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడంలో మీడియా కీలకం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 16: (జనం సాక్షి)**ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, ప్రజా భద్రతకు సంబంధించిన కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన కల్పించడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని కామారెడ్డి జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్ ఆశిష్ సాంగ్వాన్, ఐఏఎస్ అన్నారు. కామారెడ్డిలో పత్రికా సమాచార కార్యాలయం (పీఐబీ) ఆధ్వర్యంలో నిర్వహించిన 'వార్తలాప్' మీడియా వర్క్‌షాప్లో ఆయన మాట్లాడారు.ప్రభుత్వ కార్యక్రమాలు, ప్రజలకు ఉపయోగపడే పథకాలు, అవగాహన సందేశాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సమర్థవంతమైన కమ్యూనికేషన్, మీడియా ఔట్‌రీచ్ ఎంతో అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. ముఖ్యంగా సామాజిక సంక్షేమం, ప్రజా భద్రత వంటి అంశాలపై ప్రజలకు వాస్తవ సమాచారాన్ని అందించడంలో మీడియా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. వర్క్‌షాప్‌లో 'నషా ముక్త్ భారత్ అభియాన్', 'సైబర్ సెక్యూరిటీ' అంశాలపై నిపుణులు, అధికారులు చర్చించారు. నషా ముక్త్ భారత్ అభియాన్‌పై ఈగల్ ఫోర్స్ డీఎస్పీ సోమనాథం మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఎక్సైజ్ సూపరింటెండెంట్ ముకుంద్ రెడ్డి మాట్లాడుతూ యువత, కుటుంబాలు, వివిధ సామాజిక వర్గాలకు డ్రగ్స్ దుష్ప్రభావాలపై అవగాహన కల్పించడంలో మీడియా కీలక పాత్ర పోషించగలదన్నారు. డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగించే సమయంలో సురక్షితమైన పద్ధతులను పాటించాలని వివరిం చారు.పీఐబీ జాయింట్ డైరెక్టర్ డా. మనస్ కృష్ణకాంత్ మాట్లాడుతూ టియర్-2, టియర్-3 నగరాల్లో ప్రజలకు చేరువ కావడంతో పాటు, ముఖ్యమైన ప్రజా ప్రయోజన అంశాలపై మీడియా ద్వారా అవగాహన కల్పించేందుకు సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, పీఐబీ మీడియా అండ్ కమ్యూనికేషన్ ఆఫీసర్ శివచరణ్ రెడ్డి, మీడియా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.




# కొ కో లో రాష్ట్రస్థాయి పోటీలకు అంబరిపేట విద్యార్థి ఎంపిక




**కథలాపూర్ సెప్టెంబర్ 16 (జనం సాక్షి)**ఖేలో ఇండియా క్రీడల్లో భాగంగా కోరుట్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఉమ్మడి జిల్లా బాలబాలికల కోకో జట్ల ఎంపిక పోటీలను నిర్వహించారు ఇందులో భాగంగా కథలాపూర్ మండలం అంబారిపేట గ్రామా పాఠశాల విద్యార్థిని చింత శరణ్య అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు కరీంనగర్ డివైస్ ఓ శ్రీనివాస్ గౌడ్ తెలంగాణ రిఫరీ బోర్డ్ కన్వీనర్ సూర్య ప్రకాష్ తెలిపారు, వీరు హైదరాబాదులోని సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని హెచ్ఎం కిసాన్ రావు మరి పిఈ టీ.రాజేష్ తెలిపారు. వీరిని ఉపాధ్యాయ బృందం మరియు గ్రామస్తులు అభినందించారు

# వినాయక నిమజ్జనానికి పక్కాగా ఏర్పాట్లు చేయాలి



**రాజన్న సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబర్ 16 (జనం సాక్షి);**వినాయక నిమజ్జనానికి ఏర్పాట్లు పక్కాగా చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.వినాయక విగ్రహాల నిమజ్జనానికి సిరిసిల్లలోని మానేరు తీరంలోని ప్రేమ్ నగర్,బ్రిడ్జి వద్ద చేస్తున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్,ఎస్పీ మహేష్ బి.గితే పలు శాఖల అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వినాయక మండపాల నిర్వాహకులు తమ విగ్రహాలను భక్తి శ్రద్ధల మధ్య వేడుకలు నిర్వహిస్తూ వైభవంగా తరలించాలని సూచించారు.ప్రతి ఒక్కరూ అధికారులకు సహకరించాలని కోరారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్ళి,వేడుకలను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.వినాయక నిమజ్జనానికి కావలసిన నీటి సౌకర్యం,స్టేజ్,విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని,వైద్య సేవలు, అగ్నిమాపక శాఖ అధికారులు సేవలు అందించాలని,పారిశుధ్య పనులు చేయించాలని, క్రేన్లు అందుబాటులో పెట్టాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.ఇక్కడ మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, ఆర్డీఓ శ్రీధర్ బాబు, డీఎస్పీ నాగేంద్రాచారి, నీటి పారుదల శాఖ అధికారి దయాకర్, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య, తహసీల్దార్ మహేష్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## ఈపీఎఫ్ వేతన పరిమితి పెంపుపై బీఎంఎస్ హర్షం



**కరీంనగర్ కల్చరల్,సెప్టెంబర్ 16 (జనం సాక్షి):**ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్ఓ) తప్పనిసరి వేతన పరిమితిని నెలకు రూ.15,000 నుంచి రూ.25,000కు పెంచుతూ కేంద్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయం పట్ల భారతీయ మజ్దూర్ సంఘ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్ హర్షం వ్యక్తం చేశారు. ఇది బీఎంఎస్ పోరాటాల ఫలితమేనని సురేష్ పేర్కొని బుధవారం రోజున పత్రిక ప్రకటన విడుదల చేశారు.ఈ నిర్ణయం ద్వారా దేశవ్యాప్తంగా 51 లక్షలకు పైగా అదనపు ఉద్యోగులు తప్పనిసరి ఈపీఎఫ్ఓ పరిధిలోకి వస్తారని,ఉద్యోగులకు భవిష్య నిధి , పెన్షన్ , బీమా రక్షణ మరింత విస్తృతంగా లభిస్తుందన్నారు.కేంద్ర ప్రభుత్వం 'వికసిత్ భారత్ఏ2047' లక్ష్యాన్ని సాధించే దిశలో పెరుగుతున్న వేతనాలకు అనుగుణంగా కార్మికులకు దీర్ఘకాలిక పదవీ విరమణ భద్రత కల్పించే దిశగా ఇది కీలక అడుగు పడిందన్నారుఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పసుల శ్రవణ్, జిల్లా కార్యదర్శి తొర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల సంక్షేమం, మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలి



**- జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్**
**- ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో సిఫారసులకు తావులేకుండా అర్హులైన ఎస్టీ కుటుంబాలకు ఇళ్లు అందాలి**
**- గిరిజన ప్రాంతాల్లో రహదారులు, వంతెనలు, పారిశుద్ధ్య సౌకర్యాలు కల్పించాలి**
**- జిల్లా అధికారులతో సమీక్షించిన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు, - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**పెద్దపల్లి,సెప్టెంబర్ 16(జనంసాక్షి) :**
జిల్లాలో గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి, హక్కుల పరిరక్షణకు అధికారులు ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ సూచించారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి జిల్లా అధికారులతో గిరిజనుల సంక్షేమం, ప్రభుత్వ పథకాల అమలు, మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల మంజూరు సిఫారసుల ఆధారంగా జరుగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయని, అటువంటి పరిస్థితులను సరిదిద్దాలని సూచించారు. అర్హత కలిగిన ఎస్టీ కుటుంబాలకు ఎలాంటి సిఫారసులకు తావులేకుండా నిబంధనల ప్రకారం ఇళ్లు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అర్హులైన ప్రతి ఎస్టీ కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు.గిరిజన కుటుంబాలు నివసించే ప్రతి ఇంటికీ తాగునీటి కుళాయి కనెక్షన్ ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జాటోత్ హుస్సేన్ సూచించారు.గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతులకు ప్రాధాన్యత జిల్లాలో అవసరమైన రహదారులు, వంతెనలకు సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించాలని అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో మొత్తం సుమారు 7.9 లక్షల జనాభా ఉండగా,అందులో సుమారు 12 వేల మంది ఎస్టీ జనాభా ఉన్నారని తెలిపారు. జిల్లాలో ఎస్టీ జనాభాలో ప్రధానంగా ఎరుకల, లంబాడా సామాజిక వర్గాల వారు ఉన్నారని వివరించారు. ఎస్టీ జనాభాలో అధిక శాతం కుటుంబాలు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నందున వారి ఆర్థిక, సామాజిక అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.పెద్దపల్లి జిల్లాలో ఎస్టీ వర్గాలకు 204 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, ఇప్పటివరకు 46 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. మిగిలిన ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసి, అర్హులైన లబ్ధిదారులకు పూర్తి స్థాయిలో ప్రయోజనం అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.2310 ఇళ్లకు సౌర విద్యుత్ ప్యానెళ్ల ఏర్పాటులిధర్మారం మండలం నంది మేడారం గ్రామాన్ని పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన కింద మోడల్ గ్రామంగా ఎంపిక చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు .గ్రామంలోని 2,310 ఇళ్లకు సౌర విద్యుత్ ప్యానెళ్లను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. సౌర విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు.గిరిజన ప్రాంతాల్లో తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు,విద్య, వైద్యం,ఉపాధి,భూ సమస్యలు, ఇతర మౌలిక వసతుల కల్పనపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి గిరిజన కుటుంబానికి చేరేలా నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ఎస్టీ కమిషన్ డైరెక్టర్ పి.కళ్యాణ్ రెడ్డి, అదనపు కలెక్టర్లు జె. అరుణ శ్రీ బి. శ్రీరాములు,డిసిపి రాంరెడ్డి,గిరిజన అభివృద్ధి అధికారి సంగీత, జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీలకు 10 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వానిదే

**- గిరిజనులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి**
**- పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**

**పెద్దపల్లి రూరల్,సెప్టెంబర్ 16(జనంసాక్షి) :**
పెద్దపల్లి మండలంలోని గోపయ్యపల్లి గ్రామంలో లంబాడి తండలో గ్రామస్తులతో పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి బుధవారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణలో గిరిజనుల జనాభాకు అనుగుణంగా ఎస్టీలకు 10 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని అన్నారు.గిరిజనుల విద్య, ఉద్యోగ అవకాశాలను పెంచాలనే లక్ష్యంతో బీఆర్ఎస్ ప్రభుత్వం 10 శాతం రిజర్వేషన్ కల్పించిందని తెలిపారు.గిరిజనులకు విద్య, ఉద్యోగాల్లో మరిన్ని అవకాశాలు కల్పించడంతో పాటు రాజకీయంగా కూడా తగిన ప్రాధాన్యత కల్పించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని దాసరి మనోహర్ రెడ్డి పేర్కొన్నారు.గోండులు, లంబాడీలు, నాయక్‌పోడులు తదితర గిరిజన వర్గాలకు 10 శాతం రిజర్వేషన్ ద్వారా ప్రయోజనం కల్పించాలనే ఉద్దేశంతో కేసీఆర్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు.మార్కెట్ కమిటీ పాలకవర్గాల్లో గిరిజనులకు రిజర్వేషన్లు కల్పించి, గిరిజనులకు రాజకీయ అవకాశాలు కల్పించే విధంగా కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. హైదరాబాద్‌లో సేవాలాల్ బంజారా భవన్, కొమురం భీం ఆదివాసీ భవన్ నిర్మాణం కూడా గిరిజనుల ఆత్మగౌరవానికి ప్రతీకలుగా నిలిచాయని చెప్పారు.కేసీఆర్ పదేళ్ల పాలనలో గిరిజన తండాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చామని దాసరి మనోహర్ రెడ్డి తెలిపారు. తండాలను గ్రామపంచాయతీలుగా మార్చిందన్నారు. గిరిజన కార్పొరేషన్లకు తగిన నిధులు కేటాయించి గిరిజనుల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటు అందించాలని కోరారు. గిరిజన యువతకు విద్య, ఉద్యోగాల్లో మరిన్ని అవకాశాలు కల్పించడంతో పాటు తండాల్లో మౌలిక వసతులను మరింత బలోపేతం చేయాలని అన్నారు.గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ కల్పించడం కేవలం ఒక ప్రభుత్వ నిర్ణయం కాదు.. గిరిజన యువత భవిష్యత్తుకు ఉపయోగపడే కీలకమైన అవకాశం.ఆ రిజర్వేషన్‌ను తీసుకువచ్చిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదే" అని దాసరి మనోహర్ రెడ్డి అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇకనైనా గిరిజనులకు ఇచ్చిన హామీలను కాలయాపన చేయకుండా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారి వెంట మండల అధ్యక్షుడు మార్కు లక్ష్మణ్, పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్కుమార్,మాజీ సర్పంచ్ సదయ్య, మాజీ చైర్మన్ శంకర్ నాయక్,ముత్యాల రాజయ్య, బాపు,చంద్ర మొగిలి,ఉప సర్పంచ్ వేల్పుల హరీష్,మల్ రెడ్డి,రాకేష్,సంతోష్,నాయకులు ఉన్నారు.





## కొత్తపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో యూనిఫామ్‌ల పంపిణి

**- నాణ్యమైన విద్యకు ప్రభుత్వ పాఠశాలలు**
**- నాటి ప్రభుత్వ విద్యతోనే నేడు ప్రభుత్వ ఉపాధ్యాయులు**
**- చైర్ పర్సన్ రాజకుమారి**

పెద్దపల్లి,సెప్టెంబర్ 16(జనంసాక్షి) : పెద్దపల్లి మండలం కొత్తపల్లి గ్రామ జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు బూట్లు పంపిణీ చేయడం జరిగింది.బుధవారం పాఠశాల చైర్ పర్సన్ సబ్బు రాజ కుమారి,సతీష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుల చేతుల మీదుగా గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ సమక్షంలో విద్యార్థినీ విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ లు పంచడం జరిగింది.ఈ సందర్భంగా చైర్ పర్సన్ రాజకుమారి మాట్లాడుతూ నాడు ప్రభుత్వ విద్యతోనే నేడు ఎందరో ప్రభుత్వ ఉద్యోగులుగా,ఉపాధ్యాయులుగా,ఉన్నత అధికారులుగా ఉద్యోగాలు సంపాదించి స్థిరపడ్డారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థినీ విద్యార్థులకు విద్యల నూతన ఒరవడులు తీసుకొస్తున్నది అన్నారు. అందులో భాగంగానే విద్యార్థినీ విద్యార్థులకు అల్పాహారం ప్రవేశపెట్టింది.పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మండలంలోని కొత్తపల్లి పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు వారి వారి విద్యలో ప్రతిభను చక్కటి కనబరుస్తూ గ్రామనికి పాఠశాలకు వన్నెతెస్తున్నారు. గ్రామ ప్రజలు తమ పిల్లలని కార్పొరేట్ స్కూల్లో చేర్పించకుండా ప్రభుత్వ పాఠశాలను చేర్పించాలని ఆయన సూచించారు.గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని వారి తల్లిదండ్రులు కోరారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యార్థినీ విద్యార్థులకు అనేక సంక్షేమ కార్యక్రమాలు స్థానిక ఎమ్మెల్యే ఆధ్వర్యంలో చేపడుతున్నారు.కార్పొరేట్ స్కూల్లో మాదిరిగానే మన స్కూల్లో కూడా ఆంగ్ల విద్యను బోధిస్తున్నారు విద్యార్థిని తల్లిదండ్రులు అధిక ఫీజులు వసూలు చేసే కార్పొరేట్ స్కూల్లో కాకుండా మన ప్రభుత్వ స్కూళ్లలో చేర్పించాలని ఆయన గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేసారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ విద్యార్థిని విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## టిఆర్పి కార్మిక విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కాసిపేట ఉదయ్ కుమార్

**- కార్మికుల హక్కుల పరిరక్షణే ధ్యేయం.. రాష్ట్రవ్యాప్తంగా విభాగాన్ని పటిష్టం చేస్తా**

**పెద్దపల్లి,సెప్టెంబర్ 16(జనంసాక్షి) :**
తెలంగాణ రాజ్యాధికార పార్టీ కార్మిక విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పెద్దపల్లి మాజీ జిల్లా అధ్యక్షులు కాసిపేట ఉదయ్ కుమార్ నియమితులయ్యారు.ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మాదం రజినీకుమార్,కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్‌లను మర్యాదపూర్వకంగా కలిసి కాసిపేట ఉదయ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. వారికి వినాయక చవితి పర్వదిన శుభాకాంక్షలు అందజేశారు.కార్మికుల సంక్షేమమే ధ్యేయం నూతన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసిపేట ఉదయ్ కుమార్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బాధ్యతాయుతమైన పదవిని అప్పగించిన పార్టీ అధినేత తీన్మార్ మల్లన్న, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదం రజినీకుమార్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణలోని సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికుల హక్కుల పరిరక్షణే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు.శ్రమ దోపిడీకి గురవుతున్న కార్మికులకు అండగా నిలిచి, చట్టబద్ధంగా అందాల్సిన వేతనాలు, సౌకర్యాలు, భద్రత కల్పించేలా క్షేత్రస్థాయిలో పోరాటాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఫ్యాక్టరీలు, పరిశ్రమలు, గనుల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.ప్రమాదాల బారినపడే కార్మిక కుటుంబాలకు తక్షణ న్యాయం, ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని, ప్రతి కార్మికుడికి నైతిక, చట్టపరమైన మద్దతు అందించేందుకు కృషి చేస్తామని చెప్పారు. తీన్మార్ మల్లన్న ఆశయాల సాధనలో భాగంగా తెలంగాణలోని ప్రతి కార్మిక కుటుంబానికి రాజ్యాధికార పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా కార్మిక విభాగాన్ని మరింత పటిష్టం చేసి, కార్మికుల గొంతుకగా నిలిచేందుకు అహర్నిశలు కృషి చేస్తానని కాసిపేట ఉదయ్ కుమార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి నంపుల్లి శివదాస్, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రం సంజీవ్, జిల్లా కార్యదర్శి, మాజీ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ అడ్లూరి గంగారం, రామగుండం పట్టణ అధ్యక్షులు గుంటి ఆంజనేయులు, ధర్మారం మండలం సోషల్ మీడియా కన్వీనర్ ముత్తునూరి అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బొజ్జ గణపయ్య పూజలు

**- కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు**

**పెద్దపల్లి,సెప్టెంబర్ 16(జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా లోని వివిధ గ్రామాల్లో గణపతి నవరాత్రి ఉత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభ మయ్యాయి. వినాయక చవితిని పురస్కరించుకుని భక్తులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపాల్లో విఘ్నేశ్వరుడి విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాల నడుమ గణనాథుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. పల్లె,పట్టణంలోని ప్రధాన కూడళ్లు, కాలనీలు, వీధుల్లో యువజన సంఘాలు, భక్త మండళ్లు, వివిధ సంఘాల ఆధ్వర్యంలో ఆకర్షణీయంగా వినాయక మండపాలను ఏర్పాటు చేశారు. విద్యుద్దీపాలు, పూలతో మండపాలను అలంకరించారు. ఉదయం నుంచే భక్తులు కుటుంబ సమేతంగా మండపాలకు చేరుకుని గణపతిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.యువత పెద్ద సంఖ్యలో ఉత్సవాల్లో పాల్గొన్నారు. నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మండపాల వద్ద ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిం చేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేసుకున్నారు. ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా నిర్వాహకులు ముందస్తు చర్యలు చేపట్టారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్య ఏర్పాట్లపై సంబంధిత అధికారులు దృష్టి సారించారు.



### పారమిత హెరిటేజ్ పాఠశాలలో విజయవంతంగా ముగిసిన

# ఫిన్లాండ్ విద్యా ప్రతినిధుల పర్యటన

### పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్.ఇ.ప్రసాద రావు



**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 16 (జనంసాక్షి) :** స్థానిక కరీంనగర్ పద్మనగర్‌లోని పారమిత హెరిటేజ్ పాఠశాలను ఫిన్లాండ్‌కు చెందిన విద్యా ప్రతినిధులు విజయవంతంగా సందర్శించారు. ఫిన్నిష్ గ్లోబల్ ఎడ్యుకేషన్ సొల్యూషన్స్ సంస్థకు చెందిన ప్రొఫెషనల్ డెవలప్‌మెంట్ హెడ్ లారా మరియా సినిసాలో, సంస్థ భారతదేశ ప్రతినిధి రష్మి పాఠశాలను సందర్శించి, ఫిన్లాండ్ విద్యా విధానంలోని ప్రత్యేకతలు, విద్యార్థుల సమగ్ర వికాసానికి అనుసరించే విధానాలను వివరించారు. ఈ సందర్భంగా వారు పాఠశాలలోని వివిధ తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో మమేకమయ్యారు. వారి అభ్యసన విధానం, ఆసక్తులు, ఆలోచనా తీరును తెలుసుకున్నారు. ఉపాధ్యాయులతో సమావేశమై బోధనా పద్ధతులు, విద్యార్థి కేంద్రిత అభ్యసనం, తరగతి గది వాతావరణంపై చర్చించారు. ఈ పర్యటనలో భాగంగా తల్లిదండ్రులతో ప్రత్యేక సమీక్షా కార్యక్రమం నిర్వహించారు. తమ పిల్లల విద్యా ప్రగతి, అభ్యసన పట్ల ఆసక్తి, వ్యక్తిత్వ వికాసం, పాఠశాలలో అందుతున్న విద్యా వాతావరణం పై తల్లిదండ్రులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. పారమిత పాఠశాలల్లో ఫిన్లాండ్ విద్యా విధానంలోని అంశాలను పరిచయం చేయడం పట్ల తల్లిదండ్రులు సంతృప్తి వ్యక్తం చేశారు. తమ పిల్లలు ఒత్తిడికి లోనుకాకుండా ఆనందంగా నేర్చుకుంటూ, స్వయంగా ఆలోచించే విధానాన్ని అలవర్చుకుంటున్నారని పేర్కొంటూ పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఫిన్లాండ్ విద్యా విధానంలోని ఉత్తమ పద్ధతులను పారమిత పాఠశాల విద్యా విధానంతో అనుసంధానం చేస్తూ, విద్యార్థులకు మరింత ఆనందదాయకమైన, అర్థవంతమైన అభ్యసన అనుభవాన్ని అందించేందుకు కృషి చేస్తున్నామని డా. ప్రసాద్ రావు తెలిపారు. "చదువు అంటే ఒత్తిడి కాదు? ఆనందం. విద్య అంటే కేవలం మార్కులు కాదు? జ్ఞానం, నైపుణ్యాలు, విలువలు, స్వీయ వికాసం." అనే సందేశంతో ఫిన్లాండ్ ప్రతినిధుల పర్యటన విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనుకర్‌రావు, రశ్మిత, రాకేశ్, వినోదరావు, వి.యు.ఎం.ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ, సమన్వయకర్తలు నిఖిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



### టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో

## ఘనంగా గురూ సన్మాన మహోత్సవం..

**చిగురుమామిడి సెప్టెంబర్ 16(జనంసాక్షి):** సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు పోషిస్తున్న పాత్ర అమూల్యమైనదని, వారి సేవలను గుర్తించి గౌరవించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ కరీంనగర్ బ్రాంచ్ మేనేజర్ కాశబోయిన వీరస్వామి పేర్కొన్నారు.టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ కరీంనగర్ బ్రాంచ్ ఆధ్వర్యంలో చిన్న ములకనూరు మోడల్ స్కూల్‌లో గురూ సన్మాన మహోత్సవం కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సన్మాన మహోత్సవంలో భాగంగా విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తూ, నిరంతరం శ్రమిస్తున్న పాఠశాలలోని 30మంది ఉపాధ్యాయులను సంస్థ ప్రతినిధులు శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ కరీంనగర్ బ్రాంచ్ మేనేజర్ కె. వీరస్వామి,ట్రైనర్ వర్మ,అసిస్టెంట్ మేనేజర్లు శ్రీకాంత్,విజయ్ హాజరై మాట్లాడారు.గురువుల స్థానం సమాజంలో ఎంతో ఉన్నతమైనదని,వారిని సన్మానించుకోవడం తమ సంస్థకు గర్వకారణమని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాంబారి భారతమ్మ కొమురయ్య,పాఠశాల ప్రిన్సిపాల్ హర్జిత్ కౌర్,గ్రామ ఉపసర్పంచ్‌లు పైడిపల్లి వెంకటేష్,పాఠశాల సిబ్బంది,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సాంపల్లి సర్పంచ్ భర్తకు జరిమానా

### టేకు చెట్లు తొలగించిన కేసు అటవీశాఖ అధికారులు నిర్ణయం

### డిచ్‌పల్లి మండలంలో విచిత్ర ఘటన

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 16 జనంసాక్షి:** అధికార దాహంతో ఎలాంటి అనుమతి, నోటీసు ఇవ్వకుండా టేకు చెట్లకు జేసీబీతో తొలగింపజేసిన కేసులో డిచ్ పల్లి మండలం సాంపల్లి సర్పంచ్ సంధ్య భర్త మాసూరి ప్రశాంత్ కు అటవీశాఖ అధికారులు జరిమానా విధించడం గమనార్హం. పచ్చదనం పెంపొందించేందుకు మొక్కలు నాటాలని, చెట్లను తొలగిస్తే జరిమానా తప్పదని ప్రచారం చేయాల్సిన సర్పంచ్ భర్తకు జరిమానా పడటం డిచ్‌పల్లి మండలంలో చోటుచేసుకున్న ఈ ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది.

**అసలేం జరిగింది?**

సాంపల్లి గ్రామంలో డ్రైనేజీ నిర్మాణ పనుల నిమిత్తం జేసీబీతో తవ్వకాలు చేపట్టారు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన అంతరెడ్డి నర్సయ్య తన ఇంటి పక్కన చాలా ఏళ్లుగా పెంచుకుంటున్న టేకు వనంపై పడ్డారు. తమకు ఎలాంటి ముందస్తు సమాచారం, నోటీసులు ఇవ్వకుండానే, గ్రామ సర్పంచ్ భర్త ప్రశాంత్, పంచాయతీ కార్యదర్శి నాగేంద్ర సమక్షంలో 12 టేకు చెట్లను జేసీబీతో తొలగించారని బాధితుడు అటవీశాఖ అధికారులకు ఫిర్యాదు చేశాడు.

**నేరుగా డీఎఫ్‌వో కు ఫిర్యాదు!**

ఏళ్ల తరబడి మురిపెంగా పెంచుకున్న టేకు చెట్లను నిర్దాక్షిణ్యంగా నరికివేయడంతో తీవ్ర మనస్తాపానికి గురైన అంతరెడ్డి నర్సయ్య నేరుగా జిల్లా ఫారెస్ట్ అధికారి(ఆఈబా)కి ఫిర్యాదు చేశాడు. తాను చాలా ఏళ్లుగా పెంచుకుంటున్న టేకు చెట్లను సర్పంచ్ భర్త మాసూరి ప్రశాంత్, పంచాయతీ కార్యదర్శి నాగేంద్ర సమక్షంలో జేసీబీ సహాయంతో తొలగించారని, చెట్లు తొలగించే క్రమంలో తనకు ఎలాంటి ముందస్తు సమాచారం, నోటీసు ఇవ్వలేదని, ఈ అంశంపై పంచాయతీ కార్యదర్శి నాగేంద్రను సంప్రదిస్తే వివరణ ఇవ్వలేదని, వాల్టా చట్ట ప్రకారం బాధ్యులపై చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని బాధితుడు అంతరెడ్డి నర్సయ్య ఫిర్యాదులో పేర్కొన్నారు. డీఎఫ్‌వో కు అందిన ఫిర్యాదు నేపథ్యంలో ఇందల్వాయి ఎఫ్ఆర్‌వో రవి భట్ ఆదేశంతో అటవీ శాఖ రేంజ్, బీట్ అధికారులు సాంపల్లికి వెళ్లి క్షేత్రస్థాయి విచారణ చేపట్టారు.

**రూ. 13 వేల జరిమానా!**

అనుమతి లేకుండా, వ్యక్తిగతంగా పెంచుకుంటున్న చెట్లను తొలగించడం చట్టరీత్యా నేరమని తేలడంతో.. సాంపల్లి సర్పంచ్ భర్త ప్రశాంత్‌కు రూ. 13,325 జరిమానా విధిస్తూ అటవీ శాఖ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. అయితే ఈ కేసులో పంచాయతీ కార్యదర్శి నాగేంద్ర పేరును ప్రస్తావించకపోవడం అనుమానాలకు తావిస్తోంది. చెట్లు తొలగింపు ఘటన జూలై నెలలో జరగడంతో అప్పుడే ఫిర్యాదు చేసినప్పటికీ అటవీశాఖ అధికారులు చర్యలు చేపట్టకుండా తీవ్ర కాలయాపన చేశారని బాధితుడు నర్సయ్య వాపోతున్నాడు. అధికారం ఉంది కదా అని...గ్రామంలో ఏం చేసినా చెల్లుతుంది' అనుకునే సర్పంచ్ భర్తకు, అటవీ శాఖ విధించిన ఈ జరిమానా ఒక గట్టి హెచ్చరిక అని గ్రామస్తులు తీవ్రంగా చర్చించుకుంటున్నారు. ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టినా చెట్లు అడ్డొస్తే అటవీశాఖ అనుమతి తీసుకోవాలనే కనీస స్పృహ లేకపోవడం విడ్డురమని సాంపల్లి గ్రామస్థులు పేర్కొంటున్నారు.

## సాయుధ రైతాంగ పోరాట చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి



**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 16, ( జనం సాక్షి)** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు. సాయుధ పోరాట వార్షికోత్సవాల సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం బస్టాండ్ ఇన్‌గేట్ నుంచి అనభేరి ప్రభాకర్‌రావు విగ్రహం వరకు కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. అనంతరం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వాసుదేవరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కమ్యూనిస్టు నాయకులు కీలకంగా పాల్గొన్నారని పేర్కొన్నారు. పోరాట చరిత్రను బీజేపీ నేతలు వక్రీకరిస్తున్నారని ఆరోపించారు. నిజాం పాలనలో జాగీర్దారీ వ్యవస్థ, భూస్వాముల దోపిడీ, వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా రైతాంగం పోరాడిందన్నారు. సుందరయ్య మార్గదర్శకత్వంలో పలువురు కమ్యూనిస్టు నాయకులు ఉద్యమంలో పాల్గొన్నారని తెలిపారు.పోరాట చరిత్రను భవిష్యత్ తరాలకు తెలియజేసేలా పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని, సెప్టెంబర్ 17ను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు గిట్ల ముకుందరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు ఉప్పునూటి శ్రీనివాస్, ఎడ్ల రమేష్, డి.నరేష్ పటేల్, నాయకులు గజ్జెల శ్రీకాంత్, తిప్పారపు సురేష్, రాయికంటి శ్రీనివాస్, కే.అరవింద్, పుల్లెల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి పంచాయతీ ప్రణాళిక

### టైడ్, అన్‌టైడ్ గ్రాంట్లను ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరేలా వినియోగించాలి: కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధిసెప్టెంబర్16(జనం సాక్షి)** గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధితో పాటు ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ జిల్లా పంచాయతీ అభివృద్ధి ప్రణాళికను రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. 2026?27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన జిల్లా పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక రూపకల్పనపై బుధవారం కామారెడ్డి కలెక్టరేట్‌లో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక కమిటీ సమావేశం నిర్వహించారు.సమావేశంలో జిల్లాలోని వివిధ మండలాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, టైడ్ మరియు అన్‌టైడ్ గ్రాంట్ల వినియోగంపై అధికారులు సమగ్రంగా చర్చించారు. టైడ్ గ్రాంట్లను ప్రధానంగా పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, వాటర్ వర్క్స్‌కు సంబంధించిన పనులకు వినియోగించేలా ప్రణాళికలు రూపొందించారు. అన్‌టైడ్ గ్రాంట్లను స్థానిక అవసరాలకు అనుగుణంగా శాశ్వత నిర్మాణాలు, మౌలిక సదుపాయాల కల్పన వంటి అభివృద్ధి పనులకు వినియోగించాలని నిర్ణయించారు. జిల్లాలో అత్యవసర సదుపాయాలు, మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ జిల్లా పరిషత్, విద్య, వైద్య?ఆరోగ్యం, గ్రామీణ నీటి సరఫరా, అంగన్‌వాడీ, పశుసంవర్ధక, ఇంజనీరింగ్, పంచాయతీ తదితర శాఖలకు అవసరమైన నిధుల కేటాయింపుపై సమావేశంలో చర్చించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేటాయించిన నిధులను నిర్దేశిత ప్రయోజనాల కోసం సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. ప్రజలకు నేరుగా ప్రయోజనం చేకూరే అభివృద్ధి పనులను ప్రణాళికలో చేర్చాలని, శాఖల మధ్య సమన్వయంతో పనులను చేపట్టాలని ఆదేశించారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటిస్తూ, నిర్ణీత కాలవ్యవధిలో పనులు పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.
సమావేశంలో జడ్పీ సీఈఓ వో. చందర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, డీపీఓ మురళి, డీఈఓ మల్లికార్జున్, వైద్యశాఖ అధికారి వెంకట్, డీడబ్ల్యూఓ ప్రసన్న, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## గన్నారం గ్రామ శివారులో అనుమానస్పదంగా వ్యక్తి మృతి

**ఇందల్వాయి జనం సాక్షి**

ఇందల్వాయి మండల కేంద్రంలోని మెగ్య నాయక్ తండాకు చెందిన లకావత్ పరశురాం అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందిన ఘటనపై ఇందల్వాయి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి చేసినట్లు ఎస్ఐ సుమలత తెలిపారు, దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగిందన్నారు.ఫిర్యాదుదారు లకావత్ చాంగిబాయి మెగ్య నాయక్ తండా కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, తన కుమారుడు లకావత్ పరశురాం సోమవారం మధ్యాహ్నం సమయంలో నిజామాబాద్‌లో రాథోడ్ సంతోష్ అనే బంధువు వద్ద పని ఉందని చెప్పి ఇంటి నుండి మోటార్ సైకిల్‌పై వెళ్లాడనీ కుటుంబ సభ్యులు తెలిపారని ఎస్ఐ సుమలత తెలిపారు మంగళవారం తెల్లవారుజామున సుమారు 5:గంటలకు గన్నారం గ్రామానికి చెందిన లకావత్ శంకర్ అనే వ్యక్తి గన్నారం గ్రామ శివారులో పరశురాం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా,వారు అక్కడికి వెళ్లి చూడగా పరశురాం రక్తపు మడుగులో మృతి చెందినట్లు తెలిపారు.ప్రాథమిక సమాచారం మేరకు, పరశురాం మోటార్ సైకిల్‌పై ఇంటికి తిరిగి వస్తున్న సమయంలో గన్నారం గ్రామ శివారులో ప్రమాదానికి గురై గాయాల కారణంగా లేదా ఇతర కారణాలతో మృతి చెంది ఉండవచ్చని భావిస్తున్నారు. మృతుడికి భార్య మరియు ఆమె కుటుంబ సభ్యులతో గత కొంతకాలంగా కుటుంబ కలహాలు ఉన్నాయని ఫిర్యాదుదారు పేర్కొంటూ, వారి ప్రమేయంపై అనుమానం వ్యక్తం చేశారు. ఈ కేసు నమోదు చేసి, మృతికి గల అసలు కారణాలను అన్ని కోణాల్లో విచారిస్తూ దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై సుమలత తెలిపారు.

# యూరియాను సహకార సంఘం పరిధి రైతులకే అందించాలి

**◆ఎన్నికల ద్వారానే సభ్యులను ఎన్నుకోవాలి ◆ పెంటాకలాన్ మహాజన సభలో తీర్మాణం**

బోధన్, సెప్టెంబర్ 16 ( జనంసాక్షి ) :
యూరియాపై వచ్చే రవాణాను ప్రభుత్వం ఎత్తివేసినందు వల్ల సంఘం నష్టపోతుందని అందువల్ల సహకార సంఘం పరిధిలోని గ్రామాలలో గల రైతులకు మాత్రమే యూరియాను అందించాలని పెంటాకలాన్ మహాజన సభలో రైతులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. బుధవారం బోధన్ మండలం పెంటాకలాన్ సహకార సంఘం మహాజన సభను అధ్యక్షులు దొనకంటి రాజారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు యూరియా పై వచ్చే రవణాలను ప్రభుత్వం ఎత్తివేసినందు వల్ల సంఘం నష్టపోతుందని అంతేకాకుండా ఆన్లైన్ ద్వారా సహకార సంఘం పరిధిలోని రైతులు కాకుండా ఇతర రైతులు వచ్చి కూడా ఎరువులను తీసుకెళు న్నందున రైతులు నానా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అందువల్ల కేవలం పెంటాకలాన్ సహకార సంఘం పరిధిలోని రైతులకు మాత్రమే ఎరువులు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తీర్మానించారు. మహాజన సభ యందు సభ్యులు ఎలక్షన్ ద్వారానే కమిటీని ఎన్నుకోవాలని, నానో యూరియా నానో డిఏపి వల్ల రైతులకు ఎలాంటి ప్రయోజనం చేకూరడం లేదని అందువల్ల వాటిని సంఘంకు తీసుకొని రావద్దని తీర్మానించారు. ఒకవేళ వాడమని చెబితే సంఘ తరఫున ఒక ఎకరం భూమి డెమోగా ఇవ్వడం జరుగుతుంది ఆ ఎకరం భూమి మీద వాడి చూపించి రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. వడ్ల కొనుగోలు కేంద్రాలను త్వరగా ప్రారంభించాలని రైతులు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ దొనకంటి రాజారెడ్డి, సహకార సంఘం కార్యదర్శి షేక్ బాబా, పాలకవర్గ సభ్యులు యాతాలం దమ్మయ్య, బొల్లెపల్లి రాము, గోజల భూమా రెడ్డి, గోనె లస్మవ్వ, పెంటాకలాన్ సహకార సంఘం మాజీ అధ్యక్షులు తాళ్ళ రమేష్ గౌడ్, భూలక్ష్మి క్యాంప్ గ్రామ సర్పంచ్ బాల్ రెడ్డి, లంగ్డపూర్ ఉప సర్పంచ్ రాసుల రమేష్, బర్దిపూర్ మాజీ సర్పంచ్ సాయి రెడ్డి, పెగడపల్లి మాజీ సర్పంచ్ గుండారం శంకర్, భూలక్ష్మి క్యాంప్ మాజీ సర్పంచ్ బెజ్జం వెంకట్ రెడ్డి, పెగడాపల్లి మాజీ ఎంపీటీసీ బదురి కృష్ణారెడ్డి, చెరుకు బోర్డ్ మాజీ చైర్మన్ కే పీ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ ప్రజలు, రైతులు, ప్రజా ప్రతినిధులు, సహకార సంఘం సిబ్బంది పాల్గొన్నారు.





## సాయి మానేరులో భక్తిశ్రద్ధలతో 108 రకాల ప్రసాదాల వితరణ

**కరీంనగర్, క్రైమ్ సెప్టెంబర్ 16 ( జనంసాక్షి ) :**
కరీంనగర్ మంకమ్మతోటలోని సాయి మానేర్ పాఠశాలలో కొలువుదీరిన బాల గణేషుడు నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుదవారం లంబోదరునికి అత్యంత వైభవంగా మహానివేదన సమర్పించారు. వినాయక నవరాత్రులను పురస్కరించుకుని విద్యార్థులందరికి స్వామివారి కృపాకటాక్షాలు అందాలనే సత్సంకల్పంతో, వినాయకునికి అత్యంత ప్రీతిపాత్రమైన 108 రకాల ప్రసాదాలను నివేదించి, అనంతరం విద్యార్థులకు, ఉపాధ్యాయులకు భారీ ఎత్తున వితరణ చేశారు. విద్యార్థులు పెద్ద ఎత్తున ఇంటి నుంచి ప్రసాదాలను తీసుకొచ్చారు. ఈ ప్రసాదాల వితరణ మహోత్సవాన్ని మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సరితా రెడ్డి తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి సందర్భంగా డీజే సౌండ్ సిస్టమ్స్ వినియోగంపై ముందస్తు చర్యలు..

**14మంది డిజే ఆపరేటర్లను బైండోవర్ చేసిన ఎస్సై జగదీశ్వర్**



**చిగురుమామిడి సెప్టెంబర్ 15(జనంసాక్షి):**
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని 17గ్రామాల్లో వినాయక చవితి సందర్భంగా డిజె సిస్టమ్స్ వినియోగించడంపై ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందని చిగురుమామిడి ఎస్ఐ జగదీశ్వర్ హెచ్చరించారు. చిగురుమామిడి మండలంలోని 14మంది డీజే ఆపరేటర్లను తహసిల్దార్ ఎదుట బైండోవర్ చేయడం జరిగిందన్నారు. ఎస్సై జగదీశ్వర్ మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలు,నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు.వినాయక చవితి ఉత్సవాలు, ఊరేగింపుల సమయంలో డీజే సౌండ్ సిస్టమ్స్ వినియోగించరాదని వారికి స్పష్టంగా సూచించడంతో పాటు,పోలీసుల ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని హెచ్చరించడం జరిగిందన్నారు.ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా,శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీస్ శాఖ తరపున అవసరమైన అన్ని ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు ఎస్సై వివరించారు.



## రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో గాయత్రి జూనియర్ కళాశాల విద్యార్థిని కీ బంగారు పతకం

పెద్దపల్లి,సెప్టెంబర్ 16(జనంసాక్షి) :
గతవారం హైదరాబాద్ సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం లో తెలంగాణ ఇంటర్ డిస్టిక్ కరాటే ఛాంపియన్షిప్ 2026 తెలంగాణ బి ఎస్ ఆర్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీలో పెద్దపల్లి జిల్లా గాయత్రీ జూనియర్ కళాశాల ఏసిఇ గ్రూప్ చెందిన వెలుతురు నిహారిక గోల్డ్ మెడల్స్ సాధించి తన ప్రతిభ కనబరిచింది.అక్టోబర్ లో జరిగే జాతీయస్థాయి కరాటే పోటీలకు స్థానం సంపాదించుకుంది ఈ సందర్భంగా గాయత్రీ కళాశాల యాజమాన్యం నిహారికను అభినందిస్తూ జాతీయ స్థాయిలో గోల్డ్ సాధించాలని కళాశాలకు మరియు మన జిల్లాకు గొప్ప పేరు ప్రతిష్టలు తీసుకురావాలని అందుకు విద్యాసంస్థ తరఫున సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు.

# కూరగాయల సాగుతో అధిక దిగుబడి

**- ఉద్యాన శాఖ రాయితీలతో రైతులకు అదనపు ఆదాయం**

**- జిల్లా ఉద్యాన అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్**



**పెద్దపల్లి,సెప్టెంబర్ 16(జనంసాక్షి)** పెద్దపల్లి మండలంలోని వివిధ కూరగాయల సాగు క్షేత్రాలను జిల్లా ఉద్యాన అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ బుధవారం సందర్శించి, కూరగాయల సాగులో ఆధునిక పద్ధతులు, అధిక దిగుబడులు, ఉద్యాన శాఖ ద్వారా అందిస్తున్న వివిధ రాయితీ పథకాలపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా రైతు పూదారి చంద్రశేఖర్ సాగు చేస్తున్న గ్రాఫ్టెడ్ టమాటా, వంకాయ పంటలను పరిశీలించారు. ఈ పంటలు అధిక దిగుబడినిస్తూ పెద్దపల్లి మార్కెట్లో మంచి ధరలు లభించడంతో రైతుకు మంచి ఆదాయం వస్తోందని తెలిపారు.అలాగే వెదురు కర్రలను ఆధారంగా చేసుకుని సాగు చేస్తున్న కాకరకాయ పంటను పరిశీలించారు. కూరగాయల సాగులో ఆధార కర్రల ఏర్పాటుకు ఉద్యాన శాఖ ద్వారా హెక్టారుకు రూ.10,000 వరకు రాయితీ, శాశ్వత పందిళ్ల నిర్మాణానికి హెక్టారుకు రూ.1.00 లక్ష వరకు రాయితీ అందిస్తున్నట్లు తెలిపారు.నీటి వనరులను పొదుపుగా వినియోగించుకుంటూ కూరగాయల సాగు ద్వారా రైతులు అధిక దిగుబడులు, మెరుగైన ఆదాయం పొందవచ్చని తెలిపారు.ఎల్నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ఉద్యాన శాఖ అందిస్తున్న వివిధ రాయితీ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకుని కూరగాయల సాగు విస్తీర్ణాన్ని పెంచుకోవాలని జిల్లా ఉద్యాన అధికారి కోరారు.ఈ కార్యక్రమంలో రైతులు పూదారి చంద్రశేఖర్, రమేష్,శ్రీనివాస్,ఉద్యాన విస్తరణ అధికారులు బి.రాము,బి.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ నగర్ లంబాడి తండా భూ సమస్యలను పరిశీలించిన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్

**- 50 ఏళ్లుగా నివాసం ఉంటున్న గిరిజనుల సమస్యలపై క్షేత్రస్థాయి పరిశీలన**

**- సింగరేణి సీఎండీకి లేఖ రాస్తాం : జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు**

**- కమిషన్‌కు అందిన ఫిర్యాదులపై క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టిన సభ్యులు**

**రామగుండం,సెప్టెంబర్ 16(జనంసాక్షి) :**
పెద్దపల్లి/8 ఇంక్లైన్ కాలనీ. 8 ఇంక్లైన్ కాలనీలోని రాజీవ్ నగర్ లంబాడి తండాను భారత జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ బుధవారం సందర్శించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి పుష్ప గుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు. ఉన్నతాధికారులతో కలిసి తండాలో పర్యటించి అక్కడి ప్రజల సమస్యలు, భూములకు సంబంధించిన వివాదాలపై వివరాలు సేకరించారు.ఈ సందర్భంగా జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ సింగరేణి 8 ఇంక్లైన్ కాలనీ పరిధిలో కొన్ని కేసులు కమిషన్ దృష్టికి వచ్చాయని, వాటికి సంబంధించి ఇప్పటికే సంబంధిత అధికారులకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. ఆయా కేసులపై మరింత స్పష్టత కోసం నేడు క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవ పరిస్థితులను పరిశీలించినట్లు పేర్కొన్నారు. ఉన్నతాధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించామని,రాజీవ్ నగర్ లంబాడి తండాలో ప్రజలు సుమారు 50 సంవత్సరాలుగా నివాసం ఉంటున్నారని తెలిపారు. ప్రస్తుతం వారు నివాసం ఉంటున్న భూములకు సంబంధించి వివాదం నెలకొన్న నేపథ్యంలో భూముల పరిస్థితి, ప్రజల సమస్యలు, సంబంధిత అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించినట్లు చెప్పారు.సింగరేణి సంస్థకు పెద్ద ఎత్తున భూములు ఉన్నాయని, అవసరం లేకుండా వ్యక్తులను ఇబ్బందులకు గురిచేయవద్దని సూచించారు. ఈ భూముల సమస్యకు సంబంధించి సింగరేణి సంస్థ సీఎండీకి లేఖ రాసి, ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరనున్నట్లు తెలిపారు.ఒక ప్రాంతంలో 12 సంవత్సరాలుగా నివాసం ఉంటే హక్కులు పొందే అంశానికి సంబంధించి చట్టపరమైన నిబంధనలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ అంశానికి సంబంధించి భూముల రికార్డులు, హక్కులు, ఇతర చట్టపరమైన అంశాలను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.రాజీవ్ నగర్ లంబాడి తండా ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం,సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ పర్యటనలో (అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్) అరుణ శ్రీ జిల్లా, రెవెన్యూ, సింగరేణి,జిల్లా అధికారులు,తదితర శాఖలకు చెందిన ఉన్నతాధికారులు, సంబంధిత అధికారులు,పాల్గొన్నారు.



# ఎస్ జి ఎఫ్ జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలకు ఆకునూరు విద్యార్థులు

సైదాపూర్ సెప్టెంబర్ 16 (జనంసాక్షి)

ఆకునూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఈనెల 7 నుండి 9 వరకు జరిగిన మండల స్థాయి వాలీబాల్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఈనెల 16 నుండి 19 వరకు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో జరిగే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొట్ల రామస్వామి తెలిపారు జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను బుధవారం ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రామస్వామి మాట్లాడుతూ వాలీబాల్ సీనియర్ బాలికల విభాగంలో ఏడుగురు జూనియర్ విభాగంలో నలుగురు వాలీబాల్ సీనియర్ బాలుర విభాగంలో ముగ్గురు జూనియర్ విభాగంలో ముగ్గురు మొత్తం 17 మంది విద్యార్థులు జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారని అన్నారు. అలాగే ఖో ఖో నలుగురు విద్యార్థులు ఎంపికయ్యా రని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు బొట్ల రామస్వామి పిడి నిర్మల ఉపాధ్యాయులు హన్మండ్ల భాస్కర్ సమ్మయ్య సుధాకర్ హరియా నాయక్ చిరంజీవి అనిత తదితరులు పాల్గొన్నారు.



వాలీబాల్ బాలికల సీనియర్ విభాగంలో ఎర్రల రక్షిత నెల్లి ప్రణతి నెల్లి శ్వేత కాటిక సిరి బొడిగే రక్షిత గుర్రం అర్చన రాయిశెట్టి అవంతి లు జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. వాలీబాల్ బాలికల జూనియర్ విభాగంలో శిరవేణి సంకీర్తన మ్యాదరి హాసిని ఎండి అప్సాన బత్తుల కృపారాణి ఎంపికయ్యారు. వాలీబాల్ సీనియర్ బాలుర విభాగంలో పెండోట సూర్యతేజ సోతుకు సాయి ఆశిష్ గుర్రం ప్రణీత్ జూనియర్ విభాగంలో జిల్లా శివ బొజ్జ నిశాంత్ పెండోట వరుణ్ తేజా లు ఎంపికయ్యారు. ఖో ఖో లో నెల్లి అను బత్తుల అనుశ్రీ గొట్టే నిత్య గుర్రం ఆరాధ్య లు ఎందుకు అయ్యారు.



## కీచైన్స్ ను ఆవిష్కరించిన కేంద్రం మంత్రి బండి సంజయ్

మల్యాల సెప్టెంబర్ 16 (జనంసాక్షి)

భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా మల్యాల మండల బిజెపి కార్యకర్తల కోసం ప్రత్యేకంగా రూపొందించిన కీ చైన్స్ ను బుధవారం కేంద్ర మంత్రి బండి సంజయ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. నరేంద్ర మోడీ గుజరాత్ ముఖ్యమంత్రిగా 13 సం భారత ప్రధానమంత్రిగా 12 సం 25 సంవత్సరాల పాలన దిగ్విజయంగా పూర్తయిన సందర్భంగా కీ చైన్స్ ప్రత్యేకంగా రూపొందించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సంఘం నరేష్,మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం,బొబ్బిలి వెంకటస్వామి యాదవ్,మద్దుట్ల సర్పంచ్ సంకుర్తి తిరుపతి,సంఘని రవి,బీజేవైఎం మండల అధ్యక్షుడు పొన్నగంటి గౌతం,నులుగొండ సురేష్,బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్పంచులను సన్మానించిన సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

మంథని, సెప్టెంబర్ 16, (జనంసాక్షి) :



మంథని, మల్హర్‌రావు మండలాలకు చెందిన పలువురు నూతన సర్పంచులను సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ బుధవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. మొట్టమొదటిసారిగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) మంథనికి విచ్చేసిన సందర్భంగా పెద్దతుండ్ల సర్పంచ్ బండారి నర్సింగ రావు, పుట్టపాక సర్పంచ్ కన్నూరి రాజబాబు, మల్లారం సర్పంచ్ పొట్ల లక్ష్మీ శ్రీకాంత్‌లను కొత్త శ్రీనివాస్ శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన సర్పంచులు తమ గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్ కిషన్ రెడ్డి, వార్డు మెంబర్ కన్నూరి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 19వ తేదీన జిల్లా సదస్సును విజయవంతం చేయాలి

### మాదిగ మహిళా సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుమ్ముటు పద్మ

బోధన్, సెప్టెంబర్ 16 ( జనంసాక్షి ) :



ఈనెల 19వ తేదీన నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సందీప్ గార్డెన్స్ లో జరగనున్న "మాదిగ మహిళా సమాఖ్య" మరియు "మహాజన మహిళా మండలి" జిల్లా సదస్సును విజయవంతం చేయాలని మాదిగ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధానకార్యదర్శి గుమ్ముటు పద్మ మాదిగ పిలుపునిచ్చారు. బుధవారం బోధన్ పట్టణంలోని రైస్ మిల్ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న లింగవివక్ష, అసమానతలకు వ్యతిరేకంగా ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో నూతన ఉద్యమానికి మహిళలను సిద్ధం చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా నిజామాబాద్ జిల్లా మహిళా సదస్సును నిర్వహించడం జరుగుతుందని అన్నారు. జిల్లా సదస్సు అనంతరం మాదిగ మహిళా సమాఖ్య, మహాజన మహిళా మండలి నూతన జిల్లా కమిటీలను ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలోని మాదిగ మహిళలు, కులమతాలకు అతీతంగా మహాజన మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జాతీయ పొలిట్ బ్యూరో నాయకురాళ్లు సత్తక్క, పెద్దొల్ల యమునక్ మాదిగ, కన్నూరు సుధ మాదిగ ఎమ్మార్పీఎస్ బోధన్ మండల అధ్యక్షులు కుభీర్యాల రాంచందర్ ప్రవీణ్ శ్రీనివాస తదితరులు పాల్గొన్నారు.

## విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

### ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో లాంఛనంగా వేడుకలు చేపట్టాలి

### బీజేపీ మండల అధ్యక్షుడు భూమల్ల అనిల్‌కుమార్



ఇల్లంతకుంట సెప్టెంబర్ 16(జనంసాక్షి )

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో ఘనంగా నిర్వహించాలని బీజేపీ ఇల్లంతకుంట మండల అధ్యక్షుడు భూమల్ల అనిల్‌కుమార్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం జీఓ విడుదల చేసినప్పటికీ, విమోచన దినోత్సవ నిర్వహణ మొక్కుబడిగా ఉండటం బాధాకరమన్నారు. నిజాం నిరంకుశ పాలన నుంచి తెలంగాణ ప్రజలకు విముక్తి లభించిన ఈ చారిత్రక దినోత్సవాన్ని ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో లాంఛనంగా నిర్వహించాలని కోరారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రజలు అత్యంత ఉత్సాహంతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ఉపాధ్యక్షుడు, మాజీ సర్పంచ్ చింతలపల్లి తిరుపతిరెడ్డి, మండల కార్యవర్గ సభ్యుడు గూడెల్లి భాస్కర్, ఉప సర్పంచ్ కొట్టే తిరుపతి పాల్గొన్నారు.

## మండల సమైక్య అధ్యక్షురాలిగా చీకోటి సుభద్ర..

### కార్యదర్శిగా వంజరి అరుణ, కోశాధికారిగా లక్కిరెడ్డి లావణ్య..

గంభీరావుపేట సెప్టెంబర్ 16 జనంసాక్షి;

గంభీరావుపేట మండల సమైక్య నూతన కార్యవర్గాన్ని జిల్లా అధికారుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల సమైక్య అధ్యక్షురాలిగా చీకోటి సుభద్ర, కార్యదర్శిగా వంజరి అరుణ, కోశాధికారిగా లక్కిరెడ్డి లావణ్యలను నూతనంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు పలువురు నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు. నూతన కార్యవర్గం మహిళా సంఘాల బలోపేతానికి, సభ్యుల సంక్షేమానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షురాలు, కార్యదర్శి, కోశాధికారి మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు



## మినరల్ వాటర్ పేరుతో దందా.. ప్రజల ఆరోగ్యంతో చెలగాటం..

### నాణ్యతపై అనుమానాలు.. అధికారుల తనిఖీలు ఏవీ?

గంభీరావుపేట, సెప్టెంబర్ 16, జనంసాక్షి:

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేటమండల కేంద్రంతో పాటు గ్రామాల్లో మినరల్ వాటర్ ప్లాంట్ల సంఖ్య పెరుగుతున్నప్పటికీ వాటి నిర్వహణ, నీటి నాణ్యతపై సరైన పర్యవేక్షణ లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాల్సిన ప్లాంట్లలో పరిశుభ్రత, నీటి శుద్ధి ప్రక్రియ, క్యాన్ల శుభ్రత వంటి అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. కొన్ని ప్లాంట్లలో నీటి నాణ్యతను ఎప్పటికప్పుడు పరీక్షిస్తున్నారా? నిబంధనల ప్రకారం ప్లాంట్లు నిర్వహిస్తున్నారా? అనే అంశాలపై ప్రజల్లో సందేహాలు వ్యక్తమవుతున్నాయి. శుద్ధి ప్రక్రియలో లోపాలు ఉంటే నీటి ద్వారా ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మినరల్ వాటర్ పేరుతో ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తున్న ప్లాంట్లలో నీటి నాణ్యత ప్రమాణాలను అధికారులు తనిఖీ చేయాలని కోరుతున్నారు. ప్లాంట్లలో ఉపయోగిస్తున్న నీటి వనరు, శుద్ధి విధానం, క్యాన్ల పరిశుభ్రత, పరిసరాల పారిశుధ్యం తదితర అంశాలను పరిశీలించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన తాగునీటి విషయంలో నిర్లక్ష్యం లేకుండా అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, నాణ్యత ప్రమాణాలు పాటించని ప్లాంట్లపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.






# రేగడి మద్దికుంట బీటెక్ విద్యార్థి తాండ్ర అక్షితరాణి ఆత్మహత్యకు కారకులైన పాలిటెక్నిక్ జెట్టి నవీన్



**- సింగరేణి ఓవర్ మెన్ బొమ్మకంటి రవికుమార్ ల పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే పోలీసులు అరెస్ట్ చేయాలి - ప్రభుత్వం ఆ కుటుంబానికి అండగా నిలవాలి**

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 16(జనంసాక్షి) :**
గోదావరిఖని లెనిన్ నగర్ లో తాత్కాలికంగా నివాసముంటున్న తాండ్ర అక్షిత రాణి శనివారం 12 న గడ్డి మందు తాగి 13న ఆదివారం గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందిన సంఘటనపై, బుధవారం, పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రేగడి మద్దికుంట గ్రామములో అక్షిత తల్లిదండ్రులను కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించిన అనంతరం వారు మాట్లాడుతూ,దళిత మాదిగ సామాజిక వర్గానికి చెందిన తాండ్ర ఐజాక్ పాస్టర్, రజితల కూతురు తాండ్ర అక్షిత రాణి గర్రెపల్లిలో గురుకుల పాఠశాలలో పదవ తరగతి పాసై 2022లో మంచిర్యాల జిల్లా నస్పూర్ పాలిటెక్నిక్ లో మైనింగ్ డిప్లమా చేస్తున్న కాలంలో రెండవ సంవత్సరములో ఆ కాలేజీ లెక్చరర్(పాలిటెక్నిక్)జెట్టి నవీన్,అక్షిత రాణి పై తీవ్రమైన లైంగిక వేధింపులు చేస్తే కుటుంబ సభ్యులు కాలేజీకి పోయి వేధింపులకు వ్యతిరేకంగా నవీన్ ను నిలదీస్తే అతను తీవ్రంగా బెదిరింపులు హెచ్చరికలు చేసాడు. ఆ సందర్భంగా బెదిరిపోయిన అక్షిత తల్లిదండ్రులు మేనమామలు చదువు క్యారియర్ కోసం జాగ్రత్తతో పాలిటెక్నికు మైనింగ్ డిప్లవం కోర్సు పాస్ అయింది. డిప్లమా విద్యార్థులకు ఈసెట్ ఎంట్రెన్స్ ద్వారా మూడు సంవత్సరాల ఇంజనీరింగ్ లో అడ్మిషన్లు భాగంగా అక్షిత ఉస్మానియా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ హైదరాబాదులో అడ్మిషన్ తీసుకుంది. బీటెక్ మైనింగ్ ఇంజనీరింగ్ రెండో సంవత్సరంలో అప్రెంటిషిప్ కోసం సింగరేణి కాలరీస్ కంపెనీ బొగ్గు గనుల ప్రాంతంలో గోదావరిఖని రామగుండం డివిజన్ వన్ లోని టూ ఇంక్లైన్ బొగ్గు బావిలో జనవరి ఫిబ్రవరి 2026 లో 12 రోజుల అప్రెంటిషిప్ చేసింది.ఆ బొగ్గు గని మైనింగ్ సూపర్వైజర్ బొమ్మ కంటి రవికుమార్ అక్షితను వేధింపులకు గురి చేసిండు రవికుమార్ కూడా నస్పూర్ పాలిటెక్నిక్ లో మైనింగ్ డిప్లమా చదివినాడు రవికుమార్, నవీన్ లెక్చరర్ స్టూడెంట్ వీరిద్దరి మధ్యల చాలా సాన్నిత్యము ఉంది.కొద్ది రోజులు ఉస్మానియా యూనివర్సిటీకి క్లాసులకు అక్షిత పోతున్న సందర్భంగా కూడా రవి కుమార్ వేధింపులు కొనసాగించాడు.ఈ వేధింపుల వల్ల కొద్ది రోజులు అక్షిత యూనివర్సిటీ క్లాసులకు పోకుండా ఇంటి దగ్గరే ఉంది, తిరిగి ఓయూ ప్రొఫెసర్ ను కలిసి 4వ సెమిస్టర్ లో జాయిన్ అయింది. అప్పుడు తన తల్లి తండ్రి మేనమామ, అడ్వకేట్ జీవన్ కుమారులతో కలిసి,అప్రెంటిషిప్ కాలంలో జీడికే టూయింగ్ లైన్ లో ఓవర్ మెన్ రవికుమార్ తనపై చేసిన వేధింపుల పై రామగుండం డివిజన్ వన్ జనరల్ మేనేజర్ 8లలిత్ కుమార్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసింది. పోలీస్ స్టేషన్ లేదా సింగరేణి హెడ్ ఆఫీస్ లో ఫిర్యాదు చేయమన్నాడు జిఎం,గత కొద్ది కాలంగా వర్క్ నాలెడ్జి కోసం గోదావరిఖని గౌతమి నగర్ లోని ఒక ఆటోమొబైల్ షాప్ లో కంప్యూటర్ ఆపరేటర్ గా అక్షితారాణి పని చేస్తున్నది . 12 సెప్టెంబర్ 2026న శనివారం సాయంత్రం డ్యూటీ నుండి గోదావరిఖని బస్టాండ్ కు ఆటోలో వస్తున్నానని తన తండ్రికి ఫోన్ చేసి బస్టాండ్ వద్దకు సాయంత్రం 6:30 గంటలకు రమ్మన్నది. కొద్దిసేపటికి తనకు వాంతులు అవుతున్నాయని గోదావరిఖని బస్టాండ్ వద్ద ఉన్నానని అక్షిత తండ్రికి ఫోన్ లో చెప్పింది, వర్షం ఉన్నందున ఆటో తీసుకొని తండ్రి ఆమెను ఇంటికి రమ్మన్నాడు. కొద్ది సేపు తర్వాత ఫోన్ చేస్తే అక్షిత ఫోన్ లిఫ్ట్ చేయలేదు. 45 నిమిషాల తర్వాత ఏడున్నర గంటలకు అక్షిత తండ్రికి నవీన్ ఆమె ఫోన్ నుండి కాల్ చేసి,అక్షిత గడ్డి మందు తాగిందని చెప్పి ఆ మరుక్షణమే వాళ్ల ఇంటి దగ్గరలోని చర్చి వద్దకు భారీ వర్షం కురుస్తున్న సమయంలో కారులో నవీను అక్షితను నోటి నుండి నురుగలు కక్కుతున్న స్థితిలో తీసుకువచ్చి అక్షిత తల్లిదండ్రులతో పాటు అతని కారులో గోదావరిఖనిలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లి అక్కడ అడ్మిట్ చేయించారు. తీవ్ర అనారోగ్యంతో అపస్మారక స్థితికి లోనై 13,న ఆదివారం అక్షిత మరణించారు. మొత్తం ఈ వ్యవహారంలో పాలిటెక్నిక్ లెక్చరర్ నవీన్ వేధింపులు రవికుమార్ల ఆగడాలతోనే మనస్థాపానికి గురై అక్షితరాణి ఆత్మహత్య చేసుకున్నదని కుటుంబ సభ్యులు చెప్పిన విధంగా పౌర హక్కుల సంఘం నాయకులు భావించి గోదావరిఖనిలోని లెనిన్ నగర్ లో ప్రస్తుత నివాసముంటున్న అక్షిత తల్లిదండ్రులు ఆమె మృత దేహాన్ని తమ సొంత గ్రామమైన రేగడి మద్దిగుంటకు అదే రోజు రాత్రి తీసుకువచ్చి అంత్యక్రియలు పూర్తి చేశారు.అక్షితరాణి ఆత్మహత్యకు కారకులైన పాలిటెక్నిక్ లెక్చరర్ జెట్టి నవీన్ ,సింగరేణి ఓవర్ మెన్ బొమ్మ కంటి రవికుమార్ లపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి.వెంటనే ఆ ఇద్దరిని పోలీసులు అరెస్టు చేయాలి.అక్షిత కుటుంబానికి ప్రభుత్వం 50 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి.సింగరేణి రామగుండం డివిజన్ వన్ జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ నిర్లక్ష్యంగా అక్షిత ఫిర్యాదు పై వ్యవహరించినందున చట్ట ప్రకారం కేసు నమోదు చేయాలి.పాలిటెక్నిక్ విద్యా సంస్థలు, సింగరేణి ఉద్యోగ ప్రదేశాల్లో మహిళలపై వేధింపుల నివారణ కోసం మహిళా ఉద్యోగులు, మహిళా ఆఫీసర్లు,పోలీస్ షీ టీం ల ఆధ్వర్యంలో మహిళా వేధింపుల నిరోధక కమిటీలు ప్రభుత్వం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.16 వరకు ఈ సంఘటన పట్ల పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ రామగుండం పోలీస్ కమిషనరేట్ కమిషనర్ లు బాధిత కుటుంబాన్ని పరామర్శించలేదు .ఇది అత్యంత బాధ్యతారహిత్యం.ఈ నిజ నిర్ధారణలో పాల్గొన్న వారు మాదన కుమారస్వామి, రాష్ట్ర సహాయ కార్యదర్శి పౌరహక్కుల సంఘం నార వినోద్ ,ఉపాధ్యక్షుడు,పౌరహక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ బండారి రాజలింగు, ఈసీ సభ్యుడు, పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ బండి శంకర్ గౌడ్, సభ్యుడు, పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటి,బండి సతీష్ గౌడ్,ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## నిత్య సంకల్పుడు- మన సంతోష్ రావు

**- బాకం సాయికిరణ్ ఆధ్వర్యంలో దుగ్యాల సంతోషరావు జన్మదిన వేడుకలు**

**- క్యాడర్ దివ్యాంగుల పాఠశాలలో కేక్ కట్!అన్నదానం**

**- అంగరంగ వైభవంగా సంతోష్ రావు జన్మదిన వేడుకలు**

**- వృద్ధులకు అన్నదానం**

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 16(జనంసాక్షి) :**
నిత్యం ప్రజాసేవకే అంకితమై, ప్రజలకు సేవ చేయడంలో నిత్య సంకల్పంతో ముందుకెళ్తున్న యూత్ రాష్ట్ర నేత దుగ్యాల సంతోష్ రావు సేవలు ఆదర్శంగా నిలుస్తున్నాయని, సామాజిక సేవకులు ఆరవ వార్డు కౌన్సిలర్ భాకం సాయికిరణ్ అన్నారు. బుధవారం యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నేత దుగ్యాల సంతోష్ రావు జన్మదిన వేడుకలు ఆరవ వార్డు కౌన్సిలర్ భాకం సాయికిరణ్ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు.స్థానిక క్యాడర్ దివ్యాంగుల పాఠశాలలో కేక్ కట్ చేసిన అనంతరం దివ్యాంగుల మధ్య జన్మదినోత్సవాన్ని అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. దివ్యాంగ పాఠశాల విద్యార్థులకు, వృద్ధులకు, అన్ని రకాల రుచికరమైన వంటలతో భోజనాలు ఏర్పాటు చేసి వడ్డించారు. ఈ సందర్భంగా హాజరైన కౌన్సిలర్ సాయికిరణ్ మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నేత దుగ్యాల సంతోష్ రావు మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని, రాజకీయరంగంలో ఉన్నత పదవులను అధిరోహించాలని కోరారు. దుగ్యాల సంతోష్ రావు నిత్యం ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని సాయికిరణ్ కొనియాడారు. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయ రమణారావుకు ప్రియ శిష్యునిగా పేరున్న దుగ్యాల సంతోష్ రావు, పేద ప్రజల కోసం ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ యువ నేతగా గుర్తింపు పొందాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు ఆరవ వార్డు కౌన్సిలర్ భాకం సాయికిరణ్,రాకేష్ రెడ్డి, మామిడిపల్లి శ్రీకాంత్,కొండ్ర ప్రణయ్, ఆరెపల్లి రాహుల్, న్యాతరి ఉదయ్,ఆది,న్యాతరి శంకర్ తదితరులతోపాటు దుగ్యాల సంతోష్‌రావు అనుచరులు అభిమానులు పాల్గొన్నారు.అంతకు ముందు రాష్ట్ర యూత్ నేత దుగ్యాల సంతోష్ రావు వృద్ధాశ్రమాన్ని సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వృద్ధులకు,దివ్యాంగులకు అండగా ఉంటానని తన సహకారం ఎప్పటికీ ఉంటుందని భరోసా ఇచ్చారు.

## ఎస్ ఐ ఆర్,కార్యక్రమాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 16(జనంసాక్షి) :**



మున్సిపల్ పరిధిలోని,7వ వార్డులో నిర్వహిస్తున్న ఎస్ ఐ ఆర్ కార్యక్రమాన్ని బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ బిరుదు రాధాకృష్ణ , కౌన్సిలర్ వర ప్రదీప్ తో కలిసి పరిశీలించారు.పెద్దపల్లి శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు ఆదేశాల మేరకు, 7వ వార్డు కౌన్సిలర్ ఉట్ల వరప్రదీప్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో పాల్గొని పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో 1వ వార్డు కౌన్సిలర్ ఈర్ల స్వరూప శేఖర్ 15వ వార్డు కౌన్సిలర్ గాదాసు మంజుల రవీందర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అక్కడ విధులు నిర్వహిస్తున్న బి ఎల్ ఓలు, ప్రజలను కలిసి ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు లభించేలా అవసరమైన సహకారం అందించాలని మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, కౌన్సిలర్ వరప్రదీప్ సూచించారు.ఈ కార్యక్రమంలో జి పి ఓ మహేందర్ రెడ్డి బి ఎల్ ఓ లు పాల్గొన్నారు.

## వైద్యం పేద ప్రజలకు అందుబాటులో ఉండాలి మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ

సుల్తానాబాద్,సెప్టెంబర్ 16(జనంసాక్షి) : ప్రభుత్వ వైద్యం పేద ప్రజలకు అందుబాటులో ఉండాలని మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ అన్నారు. బుధవారం ఏడో వార్డులోని పల్లె దవఖాన ను కౌన్సిలర్ ఉట్ల వర ప్రదీప్ తో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా బిరుదు రాధాకృష్ణ మాట్లాడుతూ, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయ రమణారావు పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలన్న ఏకైక లక్ష్యంతో నూతన పల్లె దవఖాన నిర్మాణం అందుబాటులోకి తెస్తున్నారని స్పష్టం చేశారు. వైద్య సిబ్బంది ఆసుపత్రికి వచ్చిన ప్రజలకు సరియైన మందులు అందజేసి అందుబాటులో ఉండాలన్నారు. ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజల్లో నమ్మకం విశ్వాసం కలిగించే విధంగా ప్రవర్తించాలని సూచించారు.నూతన పల్లె దవఖాన నిర్మాణం పూర్తి కాగానే ఆరవ వార్డు తో పాటు ఏడవ వార్డు 8వ వార్డు ప్రజలకు కూడా అందుబాటులోకి వస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సింధుజ,ఈర్ల శేఖర్ గాదాసు రవీందర్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

## మియాపూర్‌లో పంటల సర్వే పరిశీలన

సుల్తానాబాద్,సెప్టెంబర్ 16(జనంసాక్షి) :
మండలంలోని మియాపూర్‌లో జరుగుతున్న డిజిటల్ పంటల సర్వేను ఏఈఓ రవితేజ పరిశీలించారు. వాలంటీర్ సంతోష్ నిర్వహిస్తున్న నమోదు ప్రక్రియను పర్యవేక్షించి పలు సూచనలు చేశారు.నమోదు కాగానే రైతు ఫోన్‌కు సర్వే నంబర్, పంట వివరాలతో ఎస్సెమ్మెస్ వస్తుందన్నారు. వివరాల్లో తప్పులుంటే వెంటనే ఏ,ఈ,ఓకు ఫోన్ చేసి సరిదిద్దుకోవాలని లేకుంటే ధాన్యం, పత్తి విక్రయాల్లో ఇబ్బందులు తప్పవన్నారు.తప్పుగా నమోదైన వారే ఫోన్ చేయాలని స్పష్టం చేశారు.– ముమ్మరంగా క్షేత్ర పరిశీలన : వానకాలం పంటల సర్వేలో భాగంగా మియాపూర్‌లో వాలంటీర్ సంతోష్ చేపడుతున్న నమోదు ప్రక్రియను ఏఈఓ రవితేజ పరిశీలించారు. ప్రతి సర్వే నంబరులో సాగవుతున్న వాస్తవ పంట వివరాలను యాప్‌లో నమోదు చేయాలని ఆదేశించారు.– ఎస్సెమ్మెస్ తనిఖీ ముఖ్యమని : నమోదు పూర్తయిన వెంటనే పట్టాదారు పాస్‌బుక్‌కు లింక్ అయిన మొబైల్ నంబర్‌కు సందేశం వస్తుందన్నారు. అందులో సర్వే నంబరు, వేసిన పంట పేరు ఉంటాయని. రైతులు, ఈ వివరాలను వెంటనే సరిచూసుకోవాలన్నారు.

– తప్పులుంటే ఏఈఓకు సమాచారం ఇవ్వాలని సూచించారు : సందేశంలో పంట వివరాలు తప్పుగా ఉంటే రైతులు ఆలస్యం చేయకుండా ఏఈఓకు ఫోన్ చేసి సరిదిద్దుకోవాలని కేవలం తప్పుగా నమోదైన వారు మాత్రమే సంప్రదించాలని, సరైన వివరాలు ఉన్నవారు ఫోన్ చేయవద్దని సూచించారు.

– అమ్మకాల్లో చిక్కులు రాకుండా జాగ్రత్త : ఆన్‌లైన్ వివరాల ప్రకారమే ఐకేపీలో వరి, సీసీఐలో పత్తి కొనుగోళ్లు జరుగుతాయి. రికార్డుల్లో తేడాలుంటే కొనుగోలు కేంద్రాల్లో పంటను విక్రయించడం కష్టమవుతుందని రైతులందరూ నమోదుకు సహకరించాలని ఏఈఓ కోరారు.

